# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | బుధవారం | 18-12-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 310 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ప్రియాంకగాంధీ పాలస్తీనా బ్యాగ్ ధరించడంపై పాక్ మాజీ మంత్రి ప్రశంసలు

'పాలస్తీన్' అని రాసివున్న బ్యాగ్‌ను ధరించిన కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకగాంధీపై పాకిస్థాన్ మాజీ మంత్రి ప్రశంసలు కురిపించారు. జవహర్‌లాల్ నెహ్రూ వంటి మహోన్నతమైన స్వాతంత్ర్య సమరయోధుడి మనవరాలు పిగ్మీల (కురచ మనస్తత్వం) మధ్య నిటారుగా నిలబడ్డారని ఫవ్వాద్ హుస్సేన్ కొనియాడారు.

### 4,840 బస్తాలు మాయం..

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని భార్య పేర్ని జయసుధ యజమానిగా ఉన్న జేఎస్ గోడౌన్ లో రేషన్ బియ్యం మాయం ఘటనలో పోలీస్, రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలు లోతుగా విచారణ జరుపుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, ఆహారం శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.



## హైదరాబాద్ చేరుకున్న రాష్ట్రపతి ముర్ము

### రాష్ట్రపతి ముర్ముకు హైదరాబాద్‌లో గవర్నర్, సీఎం ఘన స్వాగతం

- శీతాకాల విడిది కోసం నగరానికి వచ్చిన రాష్ట్రపతి
- ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం

హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఏపీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. హకీంపేట విమానాశ్రయంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెకు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రపతికి స్వాగతం పలికిన వారిలో గవర్నర్, సీఎంతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నారు. రాష్ట్రపతి హకీంపేట నుంచి బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్నారు. శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్ వచ్చారు. రాష్ట్రపతి పేలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి నిలయంలో ఎట్ హోం కార్యక్రమం నిర్వహిస్తారు.

## జమిలి ఎన్నికలు దేశాభివృద్ధికి దోహదపడతాయి



### ఓట్ల కోసం ప్రతి ఏడాది నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారు

- ఓటర్లు ప్రతి ఏడాది ఏదో ఎన్నిక కోసం పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదు
- జమిలి వల్ల జీడీపీ అదనంగా 1.5 శాతం పెరుగుతుందని జోస్యం
- మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్

న్యూఢిల్లీ,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) జమిలి ఎన్నికల ప్రతిపాదన 2029-30లో పూర్తిస్థాయిలో కార్యరూపం దాల్చిన తర్వాత ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ప్రతి ఏడాది పోలింగ్ బూత్‌కు వెళ్లాల్సిన పని ఉండదని మాజీ రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ అన్నారు. ఒకేసారి ఎన్నికలు ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల ప్రక్రియకు అది మరింత ఊతమిస్తుందన్నారు. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన తరుణంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.కోల్‌కతాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ఓట్ల కోసం ప్రతి సంవత్సరం నేతలు రావడం పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. తరుచూ అలాంటి పరిస్థితిని ప్రజలు కోరుకోవడం లేదని వ్యాఖ్యానించారు. జమిలి ఆర్థికాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీడీపీకి అదనంగా మరో 1.5 శాతం పెరుగుతుందన్నారు.తద్వారా భారత్ ప్రపంచ మూడో లేదా నాలుగో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందన్నారు. జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ చైర్మన్‌గా అనేక రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సంఘం అధికారులతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇందుకు సంబంధించి 18 వేల పేజీల నివేదిక అందరికీ అందుబాటులో ఉందన్నారు. గ్రంథాలయాలకు వెళ్లకుండానే ఒక మౌస్ క్లిక్‌తో వాటన్నింటిని చూడవచ్చన్నారు.

## సోషల్ మీడియానే తట్టుకోలేని రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా?

- కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది
- 100 శాతం రుణమాఫీ నిజమైతే రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్
- రేవంత్ రెడ్డికి ఓటేసినందుకు కొడంగల్ ప్రజలు బాధపడుతున్నారు

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) బీఆర్ఎస్ సోషల్ మీడియా బృందాన్నే తట్టుకోలేని సీఎం రేవంత్ రెడ్డికి కేసీఆర్ అవసరమా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు.** కాంగ్రెస్ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఈ హామీలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కొడంగల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో ఆయన సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... వంద శాతం రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెబుతోందని, అదే నిజమైతే తాను రాజకీయ సన్యాసానికి సిద్ధమని సవాల్ చేశారు. పూర్తిస్థాయిలో రుణమాఫీ చేశామని నిరూపించాలన్నారు. రూ.12 వేల కోట్లకు మించి రైతు రుణమాఫీ కాలేదన్నారు. లగచర్ల ఘటనలో అమాయక రైతులను, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసి 35 రోజులు అవుతోందన్నారు. పంచాయతీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో రైతులు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. రేవంత్ రెడ్డికి ఓటేసి గెలిపించినందుకు కొడంగల్ నియోజకవర్గ ప్రజలు బాధపడుతున్నారన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఎవరూ సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు.

## బీఆర్ఎస్‌లో సమానత్వం లేదు..

### కేటీఆర్, హరీశ్ రావు బేడీలు వేసుకోలేదు: మంత్రి సీతక్క

- బీఆర్ఎస్ హయాంలోనూ రైతులకు బేడీలు వేశారని వ్యాఖ్య
- లగచర్ల రైతుకు బేడీలు వేయడం పట్ల సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారన్న సీతక్క



హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) కేటీఆర్, హరీశ్ రావు తమ చేతులకు బేడీలు వేసుకోలేదని, కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మాత్రం బేడీలు వేశారని, వారి పార్టీలో కనీసం నిరసనలో కూడా సమానత్వం లేకుండా పోయిందని మంత్రి సీతక్క చురక అంటించారు. లగచర్ల ఘటనను నిరసిస్తూ ఈరోజు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్లచొక్కాలు ధరించి, చేతులకు బేడీలతో అసెంబ్లీకి వచ్చారు. రైతులకు బేడీలు వేసినందుకు నిరసనగా ఎమ్మెల్యేలు బేడీలు వేసుకొని సభకు వచ్చారు.ఈ అంశంపై మంత్రి సీతక్క మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. కేవలం ఎమ్మెల్యేలకు బేడీలు వేసి, తాము వేసుకోకుండా కేటీఆర్, హరీశ్ రావులు తమ దురహంకారాన్ని ప్రదర్శించారని ధ్వజమెత్తారు. ఈ ఘటనతో వారి దొరతనం బయటపడిందన్నారు. రైతులకు బేడీలు అంటూ బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులకు కనీసం పదిసార్లు బేడీలు వేశారని ఆరోపించారు.



## ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త

- ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్స్ మంజూరు
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో నైటౌట్ అలవెన్స్ పునరుద్ధరణ
- వేతనంతో కలిపి ఇచ్చేలా జీవో జారీ

అమరావతి,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) ఏపీ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. తాజాగా ఆర్టీసీ ఉద్యోగులకు నైటౌట్ అలవెన్సులు మంజూరు చేసింది. రోజుకు రూ.150 నైటౌట్ అలవెన్స్ ఇచ్చేలా జీవో విడుదల చేసింది. ఇకపై ఆర్టీసీ ఉద్యోగులు వేతనంతో కలిపి నైటౌట్ అలవెన్స్ కూడా అందుకోనున్నారు. గతంలో వైసీపీ సర్కారు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసింది. ప్రభుత్వంలో విలీనం చేశాక నైటౌట్ అలవెన్స్ ను తొలగించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారు. చంద్రబాబు ఆదేశాల మేరకు ఆర్టీసీ తన ఉద్యోగులకు నైటౌట్ అలవెన్స్ చెల్లించనుంది. జీవో విడుదల నేపథ్యంలో, ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపాయి. అరియర్స్ కూడా ఇవ్వాలని ఎన్ఎంయూఐ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

## తెలంగాణ శాసనసభ 3 కీలక బిల్లులకు ఆమోదం

- బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య బిల్లులకు ఆమోదం
- ఎలాంటి చర్చ లేకుండానే బిల్లులను ఆమోదించిన శాసనసభ
- లగచర్ల ఘటనపై చర్చకు బీఆర్ఎస్, బీజేపీ పట్టు



హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) తెలంగాణ శాసనసభ మూడు కీలక బిల్లులకు ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్, బీజేపీ సభ్యుల నిరసన మధ్య ఈ బిల్లులకు ఆమోదం తెలిపింది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ వర్సిటీ బిల్లు, విశ్వవిద్యాలయాల చట్ట సవరణ బిల్లు, తెలంగాణ జీఎస్టీ సవరణ బిల్లులకు ఆమోదం లభించింది. ఎలాంటి చర్చ లేకుండా బిల్లులను ఆమోదించారు.వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనపై అసెంబ్లీలో చర్చకు బీఆర్ఎస్ పట్టుబట్టింది. లగచర్ల రైతుకు సంకెళ్లు వేయడంపై చర్చ జరపాలని డిమాండ్ చేసింది. వాయిదా తీర్మానాల కోసం బీఆర్ఎస్, బీజేపీ డిమాండ్ చేశాయి. ప్రతిపక్షాల నిరసనల మధ్యే శాసనసభ మూడు బిల్లులను ఆమోదించింది. రాష్ట్ర పర్యాటక విధానంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఆ తర్వాత సభ రేపటికి వాయిదా పడింది.



## విశాఖలో నేడు ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక జాతికి అంకితం

- విశాఖ రానున్న కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్
- హిందూ మహాసముద్రంలో చైనా నుంచి ఎదురవుతున్న సవాళ్లు
- ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక ప్రారంభోత్సవం

విశాఖ,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) కేంద్ర రక్షణ శాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ విశాఖలో పర్యటించనున్నారు. ఇక్కడి నేవీ తూర్పు కమాండ్ కేంద్రంలో జరిగే కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను జాతికి అంకితం చేయనున్నారు. ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక ను కోల్ కతాలోని గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ (జీఆర్ఎస్ఈ) కంపెనీ నిర్మించింది. ఈ నౌక పొడవు 110 మీటర్లు... దీని బరువు 3,800 టన్నులు. దీంట్లో 2 ఇంజన్లు ఉంటాయి. అత్యాధునిక హైడ్రోగ్రాఫిక్, ఓషనోగ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నౌకకు రూపకల్పన చేశారు. 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ నౌక స్థానంలో ఈ కొత్త ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను తయారు చేశారు. 18 నాటికల్ మైళ్ల వేగంతో ఏకబిగిన 25 రోజుల పాటు ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత. హిందూ మహాసముద్రంలో చైనా నుంచి ఎదురవుతున్న వ్యూహాత్మక సవాళ్లను ఎదుర్కోవడంలో ఐఎన్ఎస్ నిర్దేశక్ కీలకపాత్ర పోషించనుందని రక్షణ రంగ వర్గాలు భావిస్తున్నాయి.

## బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

### రాగల 48 గంటల్లో మరింత బలపడే అవకాశం



అమరావతి,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) నైరుతి బంగాళాఖాతంలో అల్పపీడనం కేంద్రీకృతమై ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ శాఖ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దీనికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా విస్తరించి ఉందని తెలిపింది. ఈ అల్పపీడనం రాగల 48 గంటల్లో మరింత బలపడుతుందని, పశ్చిమ వాయవ్య దిశగా తమిళనాడు తీరం వైపు పయనించే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది.దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలోని కొన్ని జిల్లాల్లో రేపు (డిసెంబరు 18) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## ఆంధ్రా అభ్యర్థులకు లాభం కలిగేలా గ్రూప్-2 పేపర్

- టీడీపీ, కాంగ్రెస్, తెలంగాణ ద్రోహుల మీదనే ప్రశ్నలు ఉన్నాయన్న ఆర్ఎస్పీ
- కేసీఆర్, టీఆర్ఎస్ మీద ప్రశ్నలు లేకుండా జాగ్రత్త పడ్డారని ఆగ్రహం

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) నాన్ లోకల్ కోటాలో కేవలం ఆంధ్రా అభ్యర్థులకు మాత్రమే లాభం జరగాలనే ఉద్దేశంతో గ్రూప్-2 పేపర్ తయారు చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన గ్రూప్-2 పేపర్‌లో ప్రశ్నలు అన్నీ తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ తదితర తెలంగాణ ద్రోహుల మీదనే ఉన్నాయన్నారు.తెలంగాణ మలి దశ ఉద్యమానికి ఊపిరులూదిన కేసీఆర్ మీద కానీ, ఉద్యమాన్ని అగ్రగామి శక్తిగా నడిపి తెలంగాణ సాధించిన టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్) మీద కానీ ప్రశ్నలు రాకుండా చాలా జాగ్రత్తలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి రచించిన కేసీఆర్ ఆనవాళ్ల నిర్మూలన పథకంలో ఇది మరో అడుగు అని విమర్శించారు.

## ఆ నిర్మాణాలను కూల్చబోం

### హైడ్రా కమిషనర్ రంగనాథ్



హైదరాబాద్,డిసెంబర్17,(నిజం చెప్తుతాం) హైడ్రా ఏర్పడకముందు ఉన్న నిర్మాణాల జోలికి తాము వెళ్లబోమని, కానీ హైడ్రా ఏర్పడిన తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను మాత్రం కూల్చివేస్తామని కమిషనర్ (హైడ్రా) రంగనాథ్ తెలిపారు. అంటే జులై తర్వాత చేపట్టిన అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామన్నారు.పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేస్తోందనేది తప్పుడు ప్రచారమని, అలాంటి ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు.

# సేవాలాల్ మహారాజ్ జయంతిని ఒక్కరోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలి

**- భూక్య సంతోష్ నాయక్**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 17,(నిజం చెపుతాం):లంబాడి హక్కుల పోరాట సమితి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ,లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అసెంబ్లీలో కలిసి లెటర్ ప్యాడ్ ఇచ్చారు.భారతదేశంలో 12 కోట్ల లంబాడీలు,తెలంగాణ రాష్ట్రంలో 47 లక్షల లంబాడి ప్రజలు ఉన్నారు,ఇట్టి బంజారా జీవితాలను జాగృతం చేసి, సత్ మార్గంలో నడవడానికి కృషిచేసినటువంటి బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ యొక్క జయంతిని ఆప్షనల్ హాలిడేగా కాకుండా,ఒకరోజు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని,అట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని చెప్పేసి అసెంబ్లీలో మాట్లాడాలని గౌరవ ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు బీర్ల ఐలన్న ని,భోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని లెటర్ ప్యాడ్ ద్వారా కోరారు.కాంగ్రెస్ ప్రజా పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనైన గిరిజనుల యొక్క ఆత్మ గౌరవానికి, గిరిజనుల యొక్క హక్కులను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ఎంపీటీసీ శ్రీహరి నాయక్,ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులు నరేష్ నాయక్,మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు లింగ నాయక్,మేడ్చల్ జిల్లా మండల అధ్యక్షులు శ్రీను నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం...

**-నల్లమోతు భాస్కరరావు**

మిర్యాలగూడ డిసెంబర్ 17(నిజం న్యూస్ ) బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రంలో రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహా రెడ్డిలు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ, కొడంగల్ లగచర్ల రైతులపై అక్రమ కేసులు నమోదు చేసి, వారికి థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని తీవ్రంగా విమర్శించారు. రైతన్నల పై సంకెళ్లు వేసిన ఈ ప్రభుత్వం సిగ్గు పడాలని మండిపడ్డారు. లగచర్ల రైతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు."గిరిజన రైతుల చేతికి బేడీలా? సిగ్గు.. సిగ్గు.. రేవంత్ డౌన్.. డౌన్.. కాంగ్రెస్ డౌన్.. డౌన్.." అంటూ నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.అనంతరం సాగర్ రోడ్డు రైతు బజార్ వద్ద గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, మాజీ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతారెడ్డి శ్రీనివాస రెడ్డి, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యుడు మోషన్ అలీ, మాజీ ఏఎంసీ చైర్మన్లు ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, జొన్నలగడ్డ రంగారెడ్డి, పాలుట్ల బాబయ్య, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు లలిత హాతిరాం నాయక్, ధనావత్ బాలాజీ




నాయక్, చౌగాని భిక్షం గౌడ్, కుర్ర శ్రీను నాయక్, అడ్వకేట్ ధీరావత్ రవి నాయక్, ఎండి ఇలియాస్ ఖాన్, పెద్ద కోటేశ్వరరావు, ఎండి షోయబ్, సాదినేని శ్రీనివాస రావు, వజ్రం, భీమ్లా నాయక్, మర్రెడ్డి, జేరిపోతుల రాములు గౌడ్, రామకృష్ణ, నంద్యాల శ్రీరాం రెడ్డి, కట్ట మల్లేష్ గౌడ్, మజ్జిగపు సుధాకర్ రెడ్డి, చిర్రా మల్లయ్య యాదవ్, దైద జాన్సన్, శిరసనగండ్ల ఈశ్వర చారి, మలావత్ రవీందర్ నాయక్, రఫీ భాయి, పెరుమాళ్ల దనమ్మ, చిత్రం ఉమా, పూనాటి లక్ష్మీ నారాయణ, భూక్యా మాంజా నాయక్, చెన్నా రామిరెడ్డి, సత్యనారాయణ చారి, అశోక్, దసురు, వినోద్, వెంకన్న, సచిన్, ఇమ్రాన్, వెంకట్ రెడ్డి, గుడిసె




దుర్గాప్రసాద్, ఇస్మాయిల్, గయాస్, కొర్రపిడత లింగరాజు యాదవ్, లింగానాయక్, బాల నాయక్, రమేష్ రుపావత్, ఈశ్వర్ నాయక్, కనకయ్య, జానకి రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, కేశబైన కొండల్, మద్దెల విక్టర్, బీమా నాయక్, నాగయ్య, సాంబశివరావు, చతుర్ల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, వీరయ్య, లాల్ అహ్మద్, రవి, నాగేందర్, మురళి చారి, ఫయాజ్, గౌరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

# డాక్టర్స్ కాలనీలో ట్రాఫిక్ పోలీస్ స్పెషల్ డ్రైవ్

**- రోడ్లపై వాహనాలు పార్కు చేస్తే కఠిన చర్యలు తప్పవు: ట్రాఫిక్ ఎస్ఐ బండి మోహన్ యాదవ్-**

మిర్యాలగూడ డిసెంబర్ 17 (నిజం న్యూస్)బీనల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశానుసారం మిర్యాలగూడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా మిర్యాలగూడ డి.ఎస్.పి సూచనల మేరకు మంగళవారం డాక్టర్స్ కాలనీలో మిర్యాలగూడ ట్రాఫిక్ ఎస్ఐ మోహన్ యాదవ్ ట్రాఫిక్ సిబ్బందితో కలిసి హాస్పిటల్లో ముందు వాహనాలు అడ్డగోలిగా పార్క్ చేయటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతు న్నాయని, కనీసం అంబులెన్స్ వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉందని,రోడ్లపై షాపుకు సంబంధించిన వారు ఫ్లెక్సీ బోర్డులను పెట్టడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.హాస్పిటల్




నిర్వాహకులు,సిబ్బంది వాహనాలను పార్కు చేసుకునే విధంగా సెల్లార్లు ఉన్నప్పటికీ వాహనాలను రోడ్లపై పెడుతున్నారని,వాహనాలు రోడ్ల పై పెట్టకుండా చర్యలు తీసుకోవాలన్నారు.హాస్పిటల్ యజమానులు తమ షాపుల ముందల వాహనాలను రోడ్ల పై అడ్డగోలుగా పార్కు చేస్తే కేసులు చేస్తామని హెచ్చరించారు.హాస్పిటల్ యజమానులతో,మెడికల్ షాప్ వారితో కలిసి ట్రాఫిక్ ఎస్ఐ మాట్లాడుతూ హాస్పిటల్ లో పని చేసే వారి స వాహనాలే ఎక్కువ వుండటం వల్ల,హాస్పటల్ కు వచ్చేవారు వారి వాహనాలు ఎక్కువ అయ్యి రోడ్ల పై అడ్డగోలుగా పార్కు చేస్తున్నారని, ఎమర్జెన్సీ అంబులెన్సులు వెళ్లాలన్న,పనుల నిమిత్తం ఈ రోడ్లలో వెళ్లాలంటే వెళ్లలేని పరిస్థితి ఉందని,ప్రతి హాస్పిటల్ వారు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకుని వాహనాలను రోడ్ల పై పెట్టకుండా జాగ్రత్తలు వహించాలన్నారు.త్వరలో హాస్పటల్ సిబ్బంది వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది అక్రమ్,చంద్ర శేఖర్,క్రాంతి కుమార్,నాగరాజు,సుమన్ నాయక్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయండి

**- బిసి ఉప కులలకు స్థానిక సంస్థలో రిజర్వేషన్ల కల్పించడి**

**- రాచకొండ లింగస్వామి ఐఎన్టీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి యాదాద్రి భువనగిరి**




సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్ 17,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ నీ పద్యంలో ఐఎన్టీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ లింగస్వామి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కొత్త స్థానిక సంస్థల్లో 23 శాతం,నుండి 42 శాతం,కి పెంపు పంచాయతీ మున్సిపాలిటీలో కొత్తగా 23973 మంది బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చేస్తామని ప్రకటించారు.కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి ఉండాలని ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచుతూ ఉన్నటువంటి ఉపకులాల రాజకీయంగా అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

# రూ. 500 వంటగ్యాస్ - ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులకు మరో అవకాశం

మిర్యాలగూడ డిసెంబర్ 17 (నిజం న్యూస్) జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనకు సంబంధించి ప్రత్యేక ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ఏడాది జనవరిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు, వారి వివరాలను పరిశీలన బృందాలకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఇలాత్రిపాఠి తెలిపారు. మంగళవారం ఆమె అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

**ప్రధాన విషయాలు:**

1. ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పేరు ఉన్నవారు ఇంటి వివరాలు, స్థల సమాచారంతో పాటు ఫోటోలు అందించాలని స్పష్టం చేశారు.
2. మండలాలు, గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో టామ్ టామ్ ద్వారా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.
3. పురోగతి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక దృష్టి సారించి వేగంగా దరఖాస్తుల పరిశీలన జరపాలని ఆదేశించారు.
4. 500 దాటిన దరఖాస్తులు ఉన్న చోట కొత్త యూజర్ ఐడీ క్రియేట్ చేయాలని సూచించారు.

**దరఖాస్తుల అవకాశం:**

ఇందిరమ్మ ఇండ్లకు జనవరిలో దరఖాస్తు చేయని వారు మండల కేంద్రాల్లో ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే గృహజ్యోతి కింద 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, రూ. 500 ఎల్ పిజి సిలిండర్ కోసం గతంలో దరఖాస్తు చేయని వారు మాత్రమే ఇప్పుడు కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ టెలికాన్ఫరెన్స్ లో గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, మండల ప్రత్యేక అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.



# కర్ణాటక బ్యాంకు సురక్ష బీమా ద్వారా 10 లక్షల చెక్కు పంపిణీ

**- చిలుకూరి శ్యామ్ చేతుల మీదుగా అందజేత %-% లబ్ధిదారుల ఆనందం**




మిర్యాలగూడ, డిసెంబర్ .17(నిజం న్యూస్) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన జీవిత బీమా పథకం కింద మిర్యాలగూడ కర్ణాటక బ్యాంకు సురక్ష ప్రమాద బీమా పథకం ద్వారా బాపూజీ నగర్కు చెందిన బొల్లెద్దు లింగయ్య అకాల మరణం చెందారు. సంవత్సరానికి కేవలం రూ. 300 చెల్లించడం ద్వారా ఈ పథకం లబ్ధిదారుగా లింగయ్య కుటుంబానికి రూ. 10 లక్షల బీమా క్లెయిమ్ మంజూరైంది.ఈరోజు బీమా మొత్తమైన రూ. 10 లక్షల చెక్కును కర్ణాటక బ్యాంకు మేనేజర్ బాలాజీ సింగ్, అసిస్టెంట్ మేనేజర్ కుమార్ నాయక్, బీజేపీ దార్మిక సెల్ రాష్ట్ర కో కన్వీనర్ చిలుకూరి శ్యామ్ చేతుల మీదుగా లింగయ్య సతీమణి బొల్లెద్దు లింగమ్మకు అందజేశారు.ఈ సందర్భంగా లింగమ్మ మాట్లాడుతూ, "ఈ పథకం మా కుటుంబానికి తిరిగి జీవం పోసింది. బ్యాంకు అధికారులకు, శ్యామ్ గారికి, బుచ్చిరెడ్డి గారికి నా కృతజ్ఞతలు," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి చిల్లంచర్ల అభి, ఇమాని బుచ్చిరెడ్డి, బి. బాలాజీ, చరణ్, ప్రశాంత్, మనోజ్ తదితర కర్ణాటక బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ పథకం సామాన్య కుటుంబాలకు భరోసా గా నిలుస్తోంది.

# అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ నాయకుల

**- సీఎం రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలి..సట్టు తిరుమలేష్**

రాజపేట,డిసెంబర్17(నిజంచెపుతాం) లగచర్ల రైతులపై అక్రమ కేసులు పెట్టి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి జిల్లాలో నిర్బంధించినందుకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మండల పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు రాజాపేట పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సట్టు తిరుమలేష్ మాట్లాడుతూ లగచర్ల రైతులను సీఎం రేవంత్ రెడ్డి ఖైదీలవలే బేడీలు వేసి వారిని జైలుకు తరలించి వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిఇబ్బందులకు గురి చేస్తున్నారని.రాష్ట్రంలో ప్రజా పాలనా అని చెప్పి రాక్షస పాలన కొనసాగిస్తున్నా రేవంత్ రెడ్డికి త్వరలోనే రైతులు బుద్ధి చెబుతారని విమర్శించారు.తాతల కాలం నుండి వచ్చిన భూములను అప్పనంగా ప్రభుత్వానికి ఇవ్వలేము అని కరాకండిగా రైతులు చెప్పిన వినిపించుకోకుండా బలవంతంగా భూములు లాక్కుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో తెలంగాణ సమాజమంతా కలసిబొంద పెట్టడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర నాయకుడు గుంటి మధుసూదన్ రెడ్డి, మండల పార్టీ సెక్రటరీ జనరల్ సంధిల భాస్కర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు బెడిద వీరేశం, నాయకులు ఎర్ర గోకులజస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి,బిళ్ళకుదురు రాజు,భోగ హరినాథ్, గొడుగు రాజు,చింతలకోటయ్య, పాండవుల బిక్షపతి,ఎర గోకుల కృష్ణ, చింతల దాసు,చింతల రాజు,వరిమడ్ల బాలకృష్ణ,కనకయ్య,కుమారు గౌడ్,భీమనపల్లి మనోహర్, వైకుంఠం, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# టిపిసిసి అద్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పై బిఆర్ఎస్ నాయకుల అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**-నిరసనగా మహాత్మా జ్యోతిభా పూలే విగ్రహానికి పాలభిషేకం....... లింగంగౌడ్**



మిర్యాలగూడ డిసెంబర్ 17 (నిజం న్యూస్)ఒక బీసీ టిపీసీసీ అధ్యక్షుడుగా ఉంటే బిఆర్ఎస్ అధినాయకత్వం ఓర్వలేక పోతుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు.పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ను బిఆర్ఎస్ నాయకులు చిన్న చూపుగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పాలభిషేకం చేశారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినాయత్వం మహేశ్ కుమార్ గౌడ్ దమ్మును, కమిట్ మెంట్ ను చూసి రాష్ట్ర నాయకత్వ బాధ్యతలు అప్పగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, జానపాటి రవి ఫరూక్, దోనేటి శేఖర్ సతీశ్ తదితరులు పాల్గొన్నారు

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇప్పించి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలి



మునుగోడు డిసెంబర్ 17 నిజం న్యూస్): మునుగోడు మండలం గూడపూర్ గ్రామంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ గూడపూర్ అఖిలపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ గూడపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 11, 12, 13, 14, 15, 16, 17 లలో ప్రభుత్వం మిగులు భూములు ఉన్నాయని, ఈ భూములు ఊరికి మధ్యలో మునుగోడు-నల్లగొండ రహదారికి ఇరువైపుల, కొత్త కాలనీకి, గ్రామానికి, శాంతినికేతన్ హై స్కూల్ వరకు విస్తరించి ఉన్నాయని, పైన పేర్కొన్న సర్వే నెంబర్ల భూములను సర్వే చేయించి ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలను గుర్తించి పట్టాలు ఇప్పించి, ఇందిరమ్మ ఇండ్లను కట్టించి ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు దర్శనం వేణు కుమార్, ఖమ్మం పార్టీ నరసింహా, వేముల శ్రీరంగం మేడి పెద్దులు, అక్కనపెల్లి సతీష్, దేశిడి వెంకన్న, బి ఆర్ ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ నన్నూరి భూపతి రెడ్డి, దెందె మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సింగపంగా మల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పరి యాదగిరి, సిపిఎం సీనియర్ నాయకులు పగడాల కాంతయ్య, అక్కనపల్లి నరసింహ, దేశిడి లక్ష్మయ్య, దేశిడి...., లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు...

# మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి చోటు కల్పించాలి

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం,డిసెంబర్17,(నిజంచెపుతాం):తెలంగాణ రాష్ట్రంలో త్వరలో చేపట్టబోయే క్యాబినెట్ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నారాయణపురం మండల నాయకులు మునగాల రమణారెడ్డి కోరారు.తెలంగాణ రాష్ట్రం,మునుగోడు నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి ఇస్తే అభివృద్ధి చెందుతుందని,ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయగల సత్తా గల నాయకుడు అంటే రాజగోపాల్ రెడ్డి అన్నారు.గతంలో ఎంపీగా,ఎమ్మెల్యేగా,ఎమ్మెల్సీగా చేసిన అనుభవం ఉన్న ప్రజా నాయకుడు మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి.తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా కాంగ్రెస్ అధిష్టానం శ్రీమతి సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,ఆశీస్సులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రివర్గ విస్తరణలో మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని మంత్రిగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని శ్రీను నాయక్ తెలిపారు.

# జిన్నింగ్ మిల్ ఆకస్మిక తనికి చేసిన జిల్లా కలెక్టర్



వలిగొండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) మండల పరిధిలోని నెమలికాలువ గ్రామంలో ఉన్న వేంకటేశ్వర శ్రీ సాయి జిన్నింగ్ మిల్ ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులతో మాట్లాడి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. తేమ శాతం ఆధారంగా రైతులకు మంచి ధర వచ్చేలా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. రైతులు ఎవరు మధ్య దళారులకు, వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మవద్దని, సీసీఐ సెంటర్ లోనే ఎంఎస్పి కి అమ్ముకోవాలని సూచించారు. ర్కైతుకు సంబంధించిన పత్తి తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. 48 గంటల్లో ర్కైతుకు డబ్బు జమ చేయాలని ఆదేశించారు.రైతులు విత్తనాల ఎంపికలో జాగ్రత్తగా ఉండాలని, నిర్ధారించిన సీడ్ ని మాత్రమే వ్యవసాయ శాఖ సహకారంతో తీసుకోవాలని రైతులకు సూచించారు.

# ఆది నుండి మాదిగలు అభివృద్ధికి నోచుకోలేదు

కోదాడ రూరల్ న్యూస్ డిసెంబర్ 17, ( నిజం చెపుతాం ) 2025 జనవరి 19వ తారీఖున జరిగే మాదిగల మహాగర్జన సభ సందర్భంగా, ఆ మాదిగల మహా గర్జన సభను విజయవంతం చేయాలని 2024 డిసెంబర్ 13వ తారీకు నుండి మోతే మండలం, మునగాల, నడిగూడెం, అనంతగిరి మండలంలో మొట్టమొదటిగా ప్రారంభించి మాదిగల బైక్ ర్యాలీ నిర్వహిస్తూ 2024 డిసెంబర్ 17వ తారీఖున చిలుకూరు మండలంలో చేరుకొని భారీ ఎత్తున ర్యాలీ నిర్వహిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల చైతన్యం కోసం బైక్ ర్యాలీని ఆ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం మాదిగ, చిలుకూరు మండల అధ్యక్షుడు బొల్లెపంగు కాశి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ మాట్లాడుతూ ఆది నుండి మాదిగలు వెనుకబాటుకు గురవుతూనే ఉన్నారని వారిని అభివృద్ధి చేయడంలో పాలకులు విఫలమయ్యారని దుయ్యబట్టారు. నాటి కాలం నుండి నేటి వరకు మాదిగలు అణిచివేతకు గురవుతూనే ఉన్నారని ఆధునిక కాలంలో అనేక రంగాలలో టెక్నాలజీలోదేశం అభివృద్ధి చెందుతున్నప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు పరిశ్రమలలో సంక్షేమ పథకాలలో అనేక వివక్షత జరుగుతుందని వారి 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమ గుర్తించింది మా జనాభా ఎంతో మా వాటా అంతే ఉండాలని ప్రభుత్వంపై తిరుగుబాటుకు వెనకాడబోమని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో నూటికి 90 శాతం మంది మాదిగలు లేని పల్లెలు లేవన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 70 శాతం మాదిగలు ఉన్నప్పటికీ ఏడు శాతం సింగిల్ క్యాస్ట్ గా ఉన్నోళ్ళకి ఏడు పదవులు లభిస్తున్నాయని 12 శాతం మాదిగలు తెలంగాణలో ఉన్నప్పటికీ ఒక్క మంత్రి పదవిని కూడా ఇవ్వడంలో వివక్ష చూపుతున్నారు. జనాభా ప్రాతిపదికన మంత్రి పదవులు, నామినేటెడ్ పదవులు, కల్పించాలన్నారు. అదే విధంగా ప్రముఖులు, కవులు, కళాకారులకు మాదిగలకు సగభాగం కేటాయించాలన్నారు. మాదిగలను గుర్తించి వారికి 12 లక్షల అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని వర్తింపజేయాలని ఈ పథకం కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కూడా చేర్చిందని వెంటనే అమలు పరచాలని వారు డిమాండ్ చేశారు. నేటికీ మూడు పూటలా అన్నం దొరకని మాదిగలు ఎంతోమంది ఉన్నారని నేటికీ 70 శాతం మంది ఆహార కొరతతో ఇబ్బంది పడుతున్నారని వారికి 1 రూపాయ కిలో బియమే వారి జీవితాలలో వెలుగులు నింపుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా జనవరి నుండి సన్నబియ్యాన్ని ఇచ్చి వారి ఆకలిని తీర్చాలని కోరారు. చిలుకూరు మండల కేంద్రం తో పాటు సీతారాంపురం నారాయణపురం గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కందుకూరు నాగేశ్వరావు, జిల్లా కార్యదర్శి బుల్లెపోగు స్వామి, అనంతగిరి మండల అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ మాదిగ, చింతా శ్రీను, కందుకూరి వెంకటేశ్వర్లు, ముదిగొండ అంజి, కనకం నరసింహారావు , మేళ్లచెరువు సీతారాములు , ఏసోబు , లాలు, తిరపయ్య , తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేసిన ఏజేఆర్



వలిగొండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన బండారి శ్రీరాములు గుండె సంబంధిత సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని కాకతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆసుపత్రికి వెళ్లి బండారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి ఆరోగ్యంపై వైద్యులను అడిగి తెలుసుకోని కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి రూ.20,000/-వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడతాం

హుజూర్ నగర్ డిసెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ అన్నదాతల పై అక్రమ కేసులు పెట్టి, బేడీలు వేసి, చిత్రహింసలకు గురి చేసేది ప్రజా ప్రభుత్వం ఎట్లా అయితది దేశానికి అన్నం పెట్టే రైతన్నను థర్డ్ డిగ్రీ తో వేధిస్తారా భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు , మాజీ మంత్రివర్యులు లిశ్రీ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజవర్గం కొడంగల్ లో తన అల్లుడు ఏర్పాటు చేసే ఫార్మా కంపెనీ కోసం లగచర్ల గిరిజన రైతులు తమ భూములు ఇవ్వబోమనందుకు ఏ తప్పు చేయని వారిపై అక్రమంగా కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టి వారిపైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి 40 రోజులుగా జైళ్లలో నిర్బంధించి, గుండె నొప్పితో బాధపడుతున్న హీరియా నాయక్ అని గిరిజన రైతు చేతికి బేడీలు వేసి ఆస్పత్రికి తీసుక పోయిన కాంగ్రెస్ ప్రభుత్వ పాశవిక నియంతృత్వ , అమానవీయ, అణిచివేత చర్యలను తీవ్రంగా ఖండిస్తూ హుజూర్నగర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించి లగచర్ల రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో రైతన్నల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దేశానికి అన్నం పెట్టే అన్నదాత చేతికి బేడీలు వేసిందని మండిపడ్డారు ఒకపక్క ఫార్మా విలేజ్ ను వెనక్కి తీసుకున్న ప్రభుత్వం మరొకపక్క పారిశ్రామిక కారిడార్ పేరుతో రైతన్న భూములను గుంజుకోవాలని ప్రయత్నం చేస్తుందని ఇది దుర్మార్గమైన చర్య అన్నారు లగచర్ల రైతుల పక్షాన పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వక అధ్యక్షులు కేటీఆర్ శాసనసభ పక్ష ఉప నేత హరీష్ రావు మాజీ మంత్రి జగదీష్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం చట్టసభలను అవమానించడమే అని పేర్కొన్నారు తెలంగాణలో ప్రజా పాలన ముసుగులో ప్రజా కంటక పాల నడుస్తుందని ఎద్దేవా చేశారు . ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ నాయకులు మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్ గౌడ్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు డిసిసిబి డైరెక్టర్లు దొండపాటి అప్పిరెడ్డి కొమ్ము కరుణ సైదులు మాజీ జెడ్పిటిసి జగన్ నాయక్ వివిధ మండల పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య సయ్యద్ అబ్దుల్ నబీ బచ్చు శ్రీనివాస్ రెడ్డి భాస్కర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రెక్కల శ%శీ%బిరెడ్డి మాజీ పిఎసిఎస్ చైర్మన్ కామిశెట్టి వెంకటేశ్వర్లు ములకలపల్లి రాంబాబు నగేష్ రాథోడ్ చంద్రమౌళి తోట బిక్షం పరుశురాం మట్టారెడ్డి వెంకటరమణ అంజి యాదవ్ రామ్ శెట్టి రాము మహిళ నాయకురాలు రత్నశ్రీ పల్లె సంతోష్ బచ్చ లకూరి నాగశేకర్ అభిమల్ల నాగరాజు లక్క వెంకన్న కోల శీను గురవయ్య రవీందర్ లక్ష్మి రామకృష్ణ సాయి నాగరాజు మైసయ్య బాల సైదా సత్యనారాయణ నరసింహారావు వసంత నాగరాజు చంద్రగిరి రాము సుందర్ తదితరులు పాల్గొన్నారు

# రఘునాథపురం నూతన మండలం ఏర్పాటు పై...చిగురిస్తున్న ఆశలు

## - అసెంబ్లీలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

రాజపేట,డిసెంబర్17(నిజంచెపుతాం)రాజపేట మండలం రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అసెంబ్లీ లో ప్రస్తావించారు. రెవెన్యూ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో సమాచారం సేకరించిన అనంతరం మండల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎలక్షన్ల దృష్టిలో కొత్త మండలాలు ఏర్పాటు చేసింది, కానీ రైతుల,ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేయలేదన్నారు.దానితో పాటు రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేసేందుకు అన్ని అర్హతలు ఉన్నాయని ఈప్రజాప్రభుత్వంలో నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు.

# రఘునాథపురం నూతన మండలం ఏర్పాటుకోసం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కృషి

## - బుడిగే పెంటయ్య గౌడ్ గౌడ్

రాజపేట,డిసెంబర్17(నిజంచెపుతాం) మండలంలోని రఘునాథపురం గ్రామాన్ని నూతన మండలం ఏర్పాటు చేయాలని అసెంబ్లీ సమావేశంలో ప్రస్తావించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యగారు రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వివరణ ఇస్తూ నూతన మండలం ఏర్పాటుకు యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ గారినుండి నివేదికను తేపించుకొని నూతన మండలం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు వారికి రఘునాథపురం గ్రామం తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నామని కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్ అన్నారు.నూతన మండలం ఏర్పాటుకు అన్నివసతులు ఉన్నాయని, 40 సంవత్సరాల కల నెరవేరే దశగా ముందుకు తీసుకుపోతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి,సితక్క, ఎంపీ చమల, ఎమ్మెల్సీ.తీన్మార్ మల్లన్న కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బల్ల మహేష్,చల్లురు చిన్న పోచయ్య మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు శ్రీ ఆండాళ్ తల్లికి తిరుప్పావై పా శురాలు విన్నపం

కోదాడ రూరల్ న్యూస్ డిసెంబర్ 17 ( నిజం చెపుతాం ) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండలం చిలుకూరు గ్రామ పరిధిలో( కాలువ వద్ద )శ్రీశ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో మార్గశిర మాసం లో ధనుర్మాసం మార్గళి మాసం 16 వ తేదీ ఉదయం ప్రారంభమైన సందర్భంగా ఈ ధనుర్మాసం నందు సద్భక్తి తో భక్తులు లలో ప్రముఖుడైన శ్రీ విష్ణు చిత్తుల వారి ముద్దుల పట్టి అయిన శ్రీ ఆండాళ్ తల్లి తన గొల్ల భామలతో నడుస్తున్న కాలాన్ని ప్రశంసిస్తూ ఆ భగవంతుడు మాత్రమె మనందరి అంతిమ లక్ష్యమని , ఆయనే మనకు సాధనము అని వేడుకుంటూ , ప్రశంసిస్తూ శ్రీ కృష్ణుడు ని పొందాలనే ముఖ్య సత్ సంకల్పం తో ఆండాళ్ తల్లి ఈ మార్గళి వ్రతాన్ని ఒక మాసం ఈ వ్రతాన్ని ఆచరించాలని నిశ్చయించుకున్నది. దీనినే శ్రీ వ్రతం అని కూడా పిలుస్తారు.. భగవంతుడినే పరిణయం ఆడాలని కోరుకుంటుందీ.సాక్షాత్ తన తండ్రి విష్ణుచిత్తుడు ప్రతిరోజు పూజించే ఆ శ్రీ రంగనాథ స్వామి నే వివాహ మాడాలని నిశ్చయించుకొని ఈ వ్రతాన్ని ఆచరించడం జరిగింది.. అలాగే సంక్రాంతి ముందు వచ్చే భోగి పండుగ నాడు గోదాదేవి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది.. దాని కి గాను మన చిలుకూరు శ్రీ అభయాంజనేయ స్వామి వారి దేవాలయం లో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వరరావు, మరియు దేవాలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అర్చకులు చించాపట్టణం రజనీ కాంత్ ఆచార్య వారు శ్రీ ఆండాళ్ అమ్మవారిని స్తుతిస్తూ ఆమె రచించిన తిరుప్పావై పాశురాలు విన్నపము చేయడం జరిగిందని , నిన్నటి రోజున ప్రారంభం అయింది.ఈ రోజు మంగళవారం ధనుర్మాసం 2 వ రోజు ఆండాళ్ తల్లి కి తిరుప్పావై పాశురాలు విన్నపము చేసి, భక్తులు కు ప్రసాదం అందజేశారు...వైయత్తు వాళ్వీర్ కళ్.అనే పాశురం విన్నవించారు. మంగళవారం సందర్భంగా మన చిలుకూరు కాల్వొడ్డు అభయాంజనేయ స్వామి వారి దివ్య సన్నిధిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకున్నారు . ఈరోజు అన్నదానం చేయించి నా దాతలు కోదాడ వాస్తవ్యులు శ్రీమతి. కోడిరెక్క ఇందిర మేడం ఏం.ఎన్.ఎమ్. గారు, చిలుకూరు ప్రభుత్వం హాస్పిటల్ ఉద్యోగిని, వారి పిల్లలు సాయి గణేష్, జగదీష్, జ్యోతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు..మధ్యాహ్నం అన్నదానం ప్రసాదం భక్తులు కు అందజేశారు.



# పథకాలకు పక్షపాతం వద్దు...

## - పార్టీలకతీతంగా అర్హులను గుర్తించాలి-
## - ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో పక్షపాతం వద్దు-
## - టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి డిమాండ్

అనంతగిరి, డిసెంబర్ 17 (నిజం చెపుతాం)పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందజేయాలని టిఆర్ఎస్ అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు నిష్పక్షపాతంగా ప్రజలకు అందజేసే విధంగా తోడ్పడాలని కోరారు. రైతు రుణమాఫీల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఈ మేరకు త్వరితగతిన నిరుపేదలకు ఇండ్లను మంజూరు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది అన్నారు. కేవలం ఆ పార్టీల నాయకులు ప్రకటించిన వ్యక్తులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు అందుతాయని ఆరోపణలు లేకుండా అర్హులైన వ్యక్తులకు పార్టీలకు అతీతంగా ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. వికలాంగులకు, కాళీ జాగా ఉన్న వ్యక్తులకు ఇందిరమ్మ ఇళ్లను అందించాలని ఆయన కోరారు. వరద బాధితులలో అర్హులను గుర్తించే విషయంలో కూడా పక్షపాతంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని అర్హులకు కాకుండా తమ పార్టీ కి చెందిన వ్యక్తులకి సహాయం అందించారని ఆరోపించారు.గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని గుర్తు చేశారు. అలాంటి దీటైన నాయకుడు కేసీఆర్ మరొకమారు రాబోవు ఎన్నికల్లో ప్రజా సంక్షేమార్గం ప్రజలు అధికారాన్ని కట్టబెడతారని ధీమ వ్యక్తం చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నిరుపేదలైన వారు ఎందరో ఉన్నారని అలాంటి వారిని అర్హులుగా గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు బతికితంగా పథకాలు అందే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలను ఇప్పటివరకు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించడంలో ఘోర విఫలం చవిచూసిందని అన్నారు. రోజులు గడుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చలనరహితంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని మండిపడ్డారు. ఇప్పటికైనా నిష్పక్షపాతంగా అర్హులను గుర్తించి పథకాలను అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు.



# ఇందిరాల నాగరాజు కుటుంబానికి అండగా ఉంటా



## - మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్

హుజూర్ నగర్ ప్రతినిధి నిజం చెపుతాం న్యూస్ డిసెంబర్ 17 హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఇందిరాల నాగరాజు మృతి బాధాకరమని వారి కుటుంబానికి అండగా ఉంటానని గరిడేపల్లి మండలం మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళ వారం నాగరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. గరిడేపల్లి మండల పరిషత్ కార్యాలయం లో ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న నాగరాజు మంచి వ్యక్తి అని ప్రభుత్వం నుండి వారికి రావలసిన బెన్ఫిట్స్ అందించి భార్యకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు వెంకటేశ్వర్లు నాయక్, పి ఎ సి ఎస్ మాజీ వైస్ చైర్మన్ జయరాం నాయక్, రామిశెట్టి రాము, కుటుంబ సభ్యులు ఇందిరాల సీతారాములు, సుధాకర్, రవి, శ్రీను లు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ ఎక్సేంజ్ స్టేషన్ లోవాహనాలవేలం

హుజూర్ నగర్ ప్రతినిధి డిసెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పలు కేసు లలో సీజ్ చేయబడిన 15 వాహనాలు కు కు డిసెంబర్ 19 వ తేదీ గురువారం ఉదయం 10 గంటల కు హుజుర్నగర్ ఎక్సైజ్ స్టేషన్ నందు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్. లక్ష్మా నాయక్ ఆద్వర్యంలో వేలం నిర్వహించబడును.ఇట్టి వాహనాల వేలం లో పాల్గొన దల్చిన వారు అదే రోజు ఉదయం 9 నుండి స్టేషన్ నందు ముందస్తుగా దరావత్ రుసుము చెల్లించి పాల్గొనగలరు

# భక్తి శ్రద్ధలతో అయ్యప్ప ఇరుమడి మహోత్సవం కార్యక్రమం



హుజూర్ నగర్ డిసెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్ ఉదయం సంధ్యా సమయంలోచన్నీటి స్నానాలుఒక పూట భోజనంనేలపై నిద్రిస్తు 41 రోజులు కఠిన దీక్షను ఆచరించి.అయ్యప్ప కొండ వెళ్ళడానికి సిద్ధమయ్యే యిరుమడి మహోత్సవాన్ని హుజూర్ నగర్ పట్టణంలో విఘ్నేశ్వర ఆలయం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.అత్యధిక సంఖ్యలో అయ్యప్ప మాల ధారణ స్వాములు..గురు స్వాములు పండ్ల హుస్సేన్,అయిలశ్రీనివాస్,చిల్లేపల్లి శ్రీను గురు స్వాముల ఆధ్వర్యంలో..భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి అయ్యప్ప యిరుముడి కట్టుకుని శబరి గిరీశుని సన్నిధికి బయలు దీరారు.కార్యక్రమంలో గురు స్వాములు సంపంగినర్సింహా ,కర్నె శ్రీను,వెంకట్రావ్,సుధాకర్,చెన్నగాని బాలకృష్ణ, కొండలు, రామచందర్, శివ కుమార్,వీరబాబు,బత్తిని కృష్ణ, సతీష్,రాజేష్,అంజిబాబు తదితరులు పాల్గొన్నారు

# దిర్శించర్ల పాఠశాల లో18 వేల రూపాయలతో రెండు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ



నెరేడుచర్ల డిసెంబర్ 17 నిజం చెపుతాం న్యూస్:లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జడ్పీహెచ్ఎస్ దిర్శించర్ల పాఠశాల లో క్లబ్ అధ్యక్షులు లయన్ రామస్వామి జిలకర ఆధ్వర్యంలో అధ్యక్షతన పిఎంజెఎఫ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్, మోటివేషనల్ స్పీకర్ లయన్ మదన్మోహన్ రేపాల గారు ఉన్నత పాఠశాలకు, ప్రాథమిక పాఠశాలకు రూపాయల విలువైన స్పోర్ట్స్ కిట్స్ బహుకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడతాయని విద్యార్థులు మంచి లక్ష్యాలను సాధించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధ, మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి, క్లబ్ ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి షేక్ యూసుఫ్, సభ్యులు కొణతం ఆదిరెడ్డి, లక్ష్మారెడ్డి, చిలకరాజు.శ్రీను, పాఠశాల ఉపాధ్యాయి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# జమిలీ ఎన్నికల బిల్లు చారిత్రాత్మక ఆవశ్యకత



తొర్రూర్ డిసెంబర్ 17(నిజం చెప్పుతాం) ఒకే ధేశం -ఒకే ఎన్నికల (జమిలీ ) బిల్లు చారిత్రాత్మక ఆవశ్యకత అని, బీజేపీ జిల్లా కార్యదర్శి మోడపల్లి సోమన్న తెలిపారు.ఈరోజు తొర్రూరు పట్టణంలో బీజేపీ సంస్థాగత పర్వం లో భాగంగా సభ్యత్వ నమోదు,బూత్ కమిటీ వెరిఫికేషన్ , సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిలీ ఎన్నికల బిల్లు కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపి పార్లమెంటు కు పంపడం చారిత్రాత్మక నిర్ణయం అని తెలిపారు.ఆటంకాలు లేని పాలనా వ్యవహారాలు,ప్రజా సంక్షేమం ద్రుష్ట్యా ప్రధాని నరేంద్ర మోడీ గ మరోసారి సాహసోపేతమైన నిర్ణయం ఈ ఒకే ధేశం -ఒకే ఎన్నికలు అని తెలిపారు.జమిలీ ఎన్నికలు నిర్వహించడం వల్ల ప్రజా ధనం సద్వినియోగం తో పాటు సుపరిపాలన కు మార్గం సుగమం అవుతుంది అని తెలిపారు.పార్లమెంట్ లో జమిలీ బిల్లు ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈసమీక్షా సమావేశం లో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్, అర్బన్ మండల ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్,బీజేవైఎం అర్బన్ అఇధ్యక్షుడు శీలం శ్రీనాథ్,సోషల్ మీడియా కన్వీనర్ కుమ్మరికుంట్ల శివ,శక్తి కేంద్రం ఇంచార్జ్ పప్పుశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితోనే క్రీడలలో రాణించాలి....

**- క్రీడలతో పూర్తి ఆరోగ్యం.**
**- ప్రతి ఒక్కరూ గొప్ప క్రీడాకారులుగా ఎదగాలి.**
**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: విద్యార్థినీ, విద్యార్థులు గ్రామస్థాయి క్రీడల నుండి జాతీయస్థాయి క్రీడల వరకు ఎదగాలని, స్వశక్తితోనే క్రీడలలో రాణించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.మంగళవారం ములుగు మండలంలోని జాకారం గ్రామంలో గల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, జిల్లా క్రీడల అధికారి తుల రవితో కలిసి సీఎం కప్ – 2024 జిల్లా స్థాయి క్రీడలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.కలెక్టర్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల నుంచి వచ్చిన క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలలో రాణించినప్పుడే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరికి డబ్బే ప్రధానం కాదని ఆరోగ్యం ముఖ్యమని, క్రీడా నైపుణ్యం స్వంత శక్తితో వస్తుందని అన్నారు. గ్రామస్థాయి, మండల స్థాయి క్రీడలలో రాణించి జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపిక కావాలని,




రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా యంత్రాంగం మంచి గుర్తింపునిస్తుందని తెలిపారు. జిల్లా స్థాయి కబడ్డీ, హ్యాండ్ బాల్, అథ్లె%శీ%టిక్, యోగ , కిక్ బాక్సింగ్ క్రీడల్లో పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి అసౌకర్యం ఏర్పడకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. క్రీడాకారుల కోసం ఎంత ఖర్చయినా వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నామని, క్రీడాకారులు పదిమందికి ఆదర్శంగా ఉండాలని సూచించారు. గ్రామ, మండల స్థాయిలో ప్రతిభ కనపరచి జిల్లా స్థాయికి వచ్చిన క్రీడాకారులు అదే ఉత్సాహంతో ఇక్కడ నుండి రాష్ట్ర స్థాయి కి వెళ్లలని అన్నారు. జిల్లా



గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ క్రీడాల వల్ల దేహదారుఢ్యం, క్రమశిక్షణ ఏర్పడుతుందను, ఈ క్రీడాలు అందరు ఉత్సాహంగా పాల్గొన్నరని, క్రీడలో గెలుపు ఓటమిలు సహజం ఓడినా వాళ్లు కుంగి పోకుండా గెలుపు కై ముందుకు సాగాలన్నా రు. సీఎం కప్ మన జిల్లా కి వచ్చేలా మిగతా క్రీడాకారులతో పోటీ పడాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్, ఎంపీ డి ఓ లు, పి టి లు, 9 మండలాల క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్నా తో మూసి వున్నా ఎమ్ ఆర్ సి కార్యాలయం




చెన్నారావు పేట్ రీపోర్టర్ డిసెంబర్ 17(నిజం చెపుతాము )చెన్నరావుపేట ఎమ్ ఆర్ సి కార్యాలయంమూసి వున్నది సమగ్ర శిక్ష ఉద్యోగులు8వ రోజు నిరవధిక సమ్మె చేయుచున్నారు కాంటాక్ట్ పద్దతి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి అని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా అధ్యక్షులు ధోనికల శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను జయశంకర్ పార్క్ నందు చేయుచున్నారు

# అంబేద్కర్ కి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు జంపన్న

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో ములుగు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జిల్లా బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. అంబేద్కర్ కి వినతిపత్రం అందించిన ములుగు మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీను ,ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్నలి గోవింద్రపేట మండల అధ్యక్షులు నరసింహ నాయక్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న మాట్లాడుతూకొడంగల్ లగచర్ల రైతులపై అక్రమంగా కేసులు పెట్టి, వారి పైన థర్డ్ డిగ్రీ ప్రయోగించి జైళ్లలో నిర్బంధించి, రైతన్నల చేతులకు బేడీలు వేసిన కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ, అమానవీయ, అణిచివేత విధానాలకు నిరసనగా.. రైతన్నలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. గిరిజన రైతుల చేతికి బేడీలా ?సిగ్గు.. సిగ్గు.. రేవంత్ డౌన్ .. డౌన్.. లగచర్ల రైతుకు సంకెళ్ళు.. ఈ ప్రభుత్వం కు సిగ్గు%శీ%డాలి.. రేవంత్ డౌన్ .. డౌన్.. కాంగ్రెస్ డౌన్.. డౌన్.. రేవంత్ రెడ్డి డౌన్.. డౌన్.. లగచర్ల రైతులను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతకు రక్షణ కరువైంది.. అని నినాదాలతో హోరెత్తించారు.. రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల పట్ల సద్బుద్ధి ప్రసాదించాలని రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్. అంబేద్కర్ కి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమం లొ బి ఆర్ ఎస్ ములుగు జిల్లా నాయకులు మోహన్ బుల్లెట్ ఓదెలు గడ్డమీద భాస్కర్ సురేష్ , అంకుష్ రాజేందర్ ముదిరాజ్ ,నగేష్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# హాస్టల్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

ఏటూరునాగారం(ములుగు) డిసెంబర్17 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ అధికారులతో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, జిల్లా బిసి డెవలప్మెంట్ ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి ని మరియు జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ బి . లక్ష్మణ్ నాయక్ ని కలిసి వసతి గృహ సంక్షేమ అధికారుల సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వసతి గృహాల్లో ఉంటూ చదువుకుంటున్న లక్షలాదిమంది బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పౌష్టికాహారం తో కూడిన ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కొత్త మెనూను స్వాగతిస్తునన్నామని , సంక్షేమ వసతి గృహాల బలోపేతానికి బీజం పడిన నేపథ్యంలో వసతి గృహ సంక్షేమ అధికారులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా పరిష్కరించాలని కలెక్టర్ ను కోరడం జరిగింది.ప్రభుత్వం ఇచ్చిన కొత్త మెనూ ప్రకారం ఎన్ని గ్రాములు, ఎంత ధర తెలియకుండా రోజువారి మెనూ అమలు చేయడం అసాధ్యం అన్నారు. కొత్త మెనూలోని వస్తువులన్నీ టెండర్ ద్వారా సరపరా చేయాలని, మెనుకు తగినట్టు వంట పాత్రలను సమకూర్చాలని కలెక్టర్ ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఎస్సీ, ఎస్టీ బీసీ వసతిగృహ సంక్షేమ అధికారులు కె సరిత, జి ప్రశాంత్, రంగారావు ,చక్రవర్తి, మానస రేణుక, శ్రీలత, ఓదెమ్మ, నాగరాజు, గంగు నాయక్, హీరులాల్ ,సతీష్, బ్రహ్మచారి, కుమారస్వామి, ప్రతాప్, రవి, మొదలగువారు పాల్గొన్నారు.

# రాత్రి జోరుగా ఇసుక రవాణా...

**- అధికారుల కనుసన్నల్లోనే రవాణా**
**- పట్టింపు లేని అధికారులు**
**- కాంగ్రెస్ నాయకుల హవా**
**- మాది అనే ధీములో నడిపిస్తున్న ఇసుక**

నర్సింహులపేట డిసెంబర్ 17(నిజం చెబుతాం)నర్సింహులపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదు. అక్రమార్కులకు కాసుల వర్షం కురిపిస్తున్నది. ఇటీవల రెవెన్యూ అధికారులు దాడులు నిర్వహించిన ఇసుక అక్రమార్కులు తమ వ్యాపారాన్ని యదేచ్ఛగా సాగిస్తున్నారు. రాత్రి వేళల్లో మండలంలోని కౌసల్యదేవిపల్లి, రామన్నగూడెం, పకీర తండా, కొమ్ములవంచ బక్క తండ గ్రామాల గుండా ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతుందని పలు గ్రామాల ప్రజలు, ఆయకట్టు రైతులు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక వ్యాపారం అంత వారి కనుసన్నల్లోనే సాగుతోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఆరోపణలు నిజం అన్నట్లుగా తమ ముంగిట నుంచి ఇసుక వాహనాలు వెళ్తున్నా అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఒక్కొక్క ర్యాంపు నుండి సుమారు లక్షల్లో ముడుపులు మూడుతున్నాయని రైతులు, ట్రాక్టర్ యజమానులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల కనుసన్నల్లోనే ప్రతి రోజు పదుల సంఖ్యల్లో ఇసుకను ట్రాక్టర్ లలో అక్రమంగా రవాణా చేస్తున్న కూడా అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



# టేకుమట్ల మండల కేంద్రంలో రెండవ అంగన్వాడీ కేంద్రానికి సొంత భవనం నిర్మించాలి



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 17: భూపాలపల్లి జిల్లా, టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్వోని కలిసి డిసెంబర్ 12 వ తారీకు రోజు అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన విషయాన్ని, టేకుమట్ల మండల కేంద్రంలో ఉన్న ఎమ్మార్వోకి తెలియజేశారు. టేకుమట్ల రెండవ అంగన్వాడి కేంద్రంలో ఉన్న పలు సమస్యలను మంగళవారం నాడు ఎమ్మార్వో దృష్టికి తీసుకుపోయిన ఎమ్ఎస్ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ భూపాల్ పల్లి జిల్లా సీనియర్ నాయకులు అంబాల అనిల్ కుమార్ మాదిగ, టేకుమట్ల మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ, ఎమ్ఎస్పి జిల్లా నాయకులు రామ్ చందర్ మాదిగ, ఎమ్మార్వోకి ఆ రెండవ అంగన్వాడీ కేంద్రంలో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని శిథిలా వ్యవస్థలో ఉన్న రేకుల షెడ్డులో నుంచి అన్ని వసతులు అనుకూలంగా ఉన్న బిల్డింగులోకి మార్చాలని, అంగన్వాడి కేంద్రానికి సొంత భవనం నిర్మించాలని, అంగన్వాడి కేంద్రంలో ఉన్న చిన్నపిల్లలకు సరైన పౌష్టిక ఆహారాన్ని అందజేయాలని, చిన్నపిల్లలకు ఆట వస్తువులను ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్వో స్పందించి వెంటనే సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో జోరుగా ఇసుక దందా...

**- పట్టించుకోని అధికారులు**
**- సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**

జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 17: ఒడేదు శ్రీవారు కలికోట గ్రామంలో జరుగుతున్నటువంటి ఇసుక దందాను నేరుగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎమ్మెల్యే లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూటేకుమట్ల, మొగుళ్లపల్లి, చిట్యాల మండలాల్లో పలు గ్రామాల్లో విచ్చలవిడిగా ఇసుక దందా నడుస్తుంది అన్నారు. చలి వాగు పరివాహ ప్రాంతాల గ్రామాల్లో అక్రమంగా ఇసుకను పరకాల, శాయంపేట , హనుమకొండ ప్రాంతాలకు తరలిస్తూ, రేగొండ మండలం లో ఉన్నటువంటి కొంతమంది వ్యక్తులు వాళ్ల ట్రాక్టర్స్ కూడా ఇక్కడ నుండి ఇసుక తరలిస్తున్నారు. ఏ అధికారి పట్టించుకోవడం లేదు కలికోట చలివాగు ఒడ్డుకు ఇసుకను అంత ఒక్క దగ్గర దంపు చేసి లారీలలో తరలిస్తున్నారు. స్థానిక ప్రాంతాలకు కాకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తూ కోట్లాది రూపాయల సంపాదిస్తున్నారు. మైనింగ్ ఏడి పర్మిషన్, రెవిన్యూ అధికారులు పర్మిషన్ , పంచాయతీ కార్యదర్శి పర్మిషన్ తీసుకొని తరలిస్తున్నారు. ఇంత అక్రమ దందాలకు పర్మిషన్ ఇస్తున్న మైనింగ్ ఏడిని సస్పెండ్ చేయాలని రెవిన్యూ అధికారుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు రామ్ చందర్ మాదిగ, సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు గంధం శంకర్, మండల కార్యదర్శి ఆకునూరి జగన్, రాజు పాల్గొన్నారు.



# వరుసగా రెండవసారి రాష్ట్రస్థాయి గణిత సెమినార్‌కు పాపావత్ యాదగిరి ఎంపిక

స్టేట్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం న్యూస్) స్టేట్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్, తెలంగాణ వారు గణిత దినోత్సవం ను పురస్కరించుకొని ఈనెల 21 వ తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించనున్న గణిత సెమినార్ కు "టైం లెస్ జర్నీ : ఫ్రమ్ వేదిక్ మ్యాథమెటిక్స్ టు క్వాంటం కంప్యూటింగ్" అను అంశంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయులను పరిశోధన పత్రాలను సమర్పించాలని కోరింది. ఈ రాష్ట్ర స్థాయి సెమినార్ కు మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల మర్రిగూడెం లో గణిత ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పాపావత్ యాదగిరి "అలుపెరుగని గణిత పయనం: వేదం నుండి అణు నాదం వరకు" అను శీర్షికతో రాసి పంపిన పరిశోధన పత్రం ఎంపికయింది. పాపావత్ యాదగిరి రాసి పంపిన పరిశోధన పత్రం రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు ఎంపికవడం ఇది వరుసగా రెండోసారి. "సమకాలిన ప్రపంచాన్ని అందించడానికి మరియు నిర్మించడానికి పిల్లలను శక్తివంతం చేయడంలో గణిత శాస్త్రం యొక్క పాత్ర" అను ప్రధాన అంశంతో "మేధస్సును మేలుకొలుపు గణిత శాస్త్రం - పిల్లలను శక్తివంతం చేయడానికి బ్రహ్మాస్త్రం" అను శీర్షికతో పాపావత్ యాదగిరి రాసి పంపిన పరిశోధనా పత్రం గత సంవత్సరం 2023 రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు ఎంపిక కావడం జరిగినది. గతంలో 2018 మే 25 నుండి 27 తేదీలలో కర్ణాటక రాష్ట్రం ముదినేహళ్లి లో జరిగిన జాతీయ స్థాయి సెమినార్ కు "విలువలతో కూడిన విద్యా బోధనలో ఉపాధ్యాయుని పాత్ర" అను అంశంపై పాపావత్ యాదగిరి రాసి పంపిన పరిశోధనా పత్రం ఎంపికయిందిరాష్ట్రస్థాయి సెమినార్ కు పాపావత్ యాదగిరి రాసిన పరిశోధనా పత్రం వరుసగా రెండవసారి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుబ్బాకుల శ్రీనివాస్, సహ ఉపాధ్యాయులు కరుణ, సంధ్య, రజియా లు అభినందనలు తెలిపారు



# ఖాదీ వస్త్రాలు ఎగ్జిబిషన్ ప్రారంభం

**- ఎస్ఓటిజిఎం కవింధ్ర**

భూపాలపల్లి, డిసెంబర్ 17 (నిజం చెపుతాం):భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి సిఈఆర్ క్లబ్ క్రిష్ణా కాలనీ నందు, వావిలాల ఖాదీ గ్రామీణ ఉద్యోగ ప్రతిష్టాన్ వారు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ని ని



సోమవారం నాడు సింగరేణి ఎస్ఓటిజిఎం కవింద్ర, పర్సనల్ మేనేజర్ మారుతి ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు మాట్లాడుతూ అన్ని రకాల ఖాది వస్త్రాలు కొనుగోలు చేసి, చేతి వృత్తుల వారికి సహకారం చేయగలరని కోరడం జరిగింది. అదేవిధంగా వస్త్రాలపై డిస్కౌంట్ కూడా ఇవ్వబడును అనీ చెప్పడం జరిగింది. సింగరేణి ఉద్యోగులకు ప్రత్యేకంగా క్రెడిట్ సౌకర్యం కూడా ఇవ్వబడును. ఈ ఎగ్జిబిషన్ 16వ తారీకు నుండి 24 వ తారీకు వరకు ఉంటుందని తెలియజేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులప్రధానం



చందుర్తి డిసెంబర్ 18(నిజం న్యూస్):చందుర్తి మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలలో భాగంగా మండల స్థాయి క్రీడా పోటీలను ముగింపు సందర్భంగా వివిధ క్రీడలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమాతులు అందజేసారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం పాల్గొన్నారు. వారితోపాటు డైరెక్టర్లు మర్రి కృష్ణ ఈసరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మేకల గణేష్, పులి సత్యం, అజయ్ తదితరులు ఉన్నారు...

## రాచూర్ లో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షుని ఎన్నిక...

వెల్దండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) వెల్దండ మండలం రాచూర్ గ్రామంలో బిజెపి జిల్లా నాయకులు జంగయ్య యాదవ్ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీలు నియమించడం జరిగింది. బూత్ కమిటీ అధ్యక్షుడిగా గోద ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగాధర్, శివకుమార్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ సూచన మేరకు స్థానిక సంస్థాగత ఎన్నికలే లక్ష్యంగా ప్రతి బిజెపి కార్యకర్త పనిచేయాలని, ఎన్నికల్లో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి, నరసింహారెడ్డి, గణేష్, రఘు, సుభాషన్, సురేష్ రెడ్డి, మల్లేష్, గౌతమ్, శ్రీను బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్యవంతులైన క్రీడాకారులను వెలికితియాలి

### - రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి.





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం చెపుతాం) సి.యం కప్ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచి ప్రశంసా పత్రం పొందిన వారికి ఉద్యోగ నియామకాల్లో గ్రేస్ మార్కులు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు -రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కె. శివసేన రెడ్డి.గ్రామీణ ప్రాంతంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను సి.యం కప్ క్రీడల ద్వారా గుర్తించి అకాడమీలో అత్యుత్తమ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ కె.శివసేన రెడ్డి అన్నారు.డిసెంబర్ 17 నుండి 21 వరకు జరుగనున్న జిల్లాస్థాయి సి.యం కప్ క్రీడలను మంగళవారం స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ బాలుర కళాశాల క్రీడా మైదానంలో అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామినస్థాయి, మండల స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను అభినందనలు తెలిపారు. సి.యం కప్ ను సద్వినియోగం చేసుకోవాలని సి.యం కప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన క్రీడాకారులను అకాడమీలో శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. అదేవిధంగా ప్రశంసా పత్రాలకు భవిష్యత్తులో ఉద్యోగ నియామకాల్లో గ్రేస్ మార్కులు ఇచ్చేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అందుకే ప్రతి క్రీడాకారుడు అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని, ఓటమి చెందితే అక్కడే ఆగిపోకుండా మరింత పట్టుదలతో పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. అలాంటి క్రీడాకారులకు విజయం తప్పకుండా వరిస్తుందని ఉద్బోధించారు. ఇటీవల ఒలంపిక్ క్రీడల్లో రాణించి దీప్తి, నిఖత్ జరీనా లను గుర్తుచేస్తూ ఉదహరించారు. రాబోయే రోజుల్లో దేశానికి అత్యధికంగా అంతర్జాతీయ క్రీడాకారులు, కొచ్ లు తెలంగాణ నుండే వచ్చే విధంగా రాష్ట్రంలో క్రీడలకు ప్రోత్సహిస్తామని తెలియజేశారు.చదువును ఏవిధంగా శ్రద్ధగా చదువుతారో అదే శ్రద్ధతో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు.వనపర్తి జిల్లాకు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు అయ్యిందని, అదేవిధంగా 3.5 కోట్ల వ్యయంతో ఒక స్విమ్మింగ్ పూల్, అంతర్జాతీయ ప్రమాణాలతో హాకీ మైదానం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి పై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ డిసెంబర్ 7 నుండి 11 వరకు గ్రామస్థాయి, మండలస్థాయిలో నిర్వహించిన సి.యం కప్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శుభాభినందనలు తెలిపారు. అదే స్ఫూర్తితో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయిలో సైతం గెలుపొంది వనపర్తి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అనేక మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందని, ఇటీవల మెస్ చార్జీలు సైతం పెంచడం జరిగిందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదువుకోవడం అదేవిధంగా ఆటల పై దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ బి. శ్రీనివాస్ గౌడ్ ,ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ సురేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ బ్రహ్మం సైతం మాట్లాడి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆనంతకు ముందు స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్, అదనపు కలక్టర్ సి.యం కప్ పతాకాన్ని, వనపర్తి జిల్లా పతాకాన్ని ఆవిష్కరించి క్రీడాకారులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం కబడ్డీ, ఖోఖో,తాయిక్వాండో క్రీడలను ప్రారంభించారు.

## 100 రోజుల క్షయవ్యాధి నిర్ధారణ

### - జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం చెపుతాం వనపర్తి జిల్లాను క్షయ వ్యాధి రహిత జిల్లాగా మార్చేందుకు నిర్వహిస్తున్న 100 రోజుల కార్యక్రమాన్ని గ్రామాల్లో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.క్షయ వ్యాధి నిర్ధారణ కొరకు రూపాయలు 20 లక్షల వ్యయంతో కొనుగోలు చేసిన ఆధునిక మోబాయిల్ ఎక్స్ రే యంత్రాన్ని మంగళవారం కలక్టర్ తన ఛాంబర్ లో ప్రారంభించారు. స్వయంగా తాను ఎక్స్ రే తీయించుకున్నారు. మార్కెట్ లో ఒక్కో ఎక్స్ రే కొరకు 500 పైన చార్జీలు వసూలు చేస్తుంటారని, 100 రోజుల్లో జిల్లాలోని దగ్గు జ్వరం తో బాధపడుతున్న వారందరినీ క్షేత్రస్థాయి లోనే పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారించేందుకు మొబాయిల్ ఎక్స్ రే యంత్రం కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు భయపడకుండా ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి, డా. పరిమళ తదితరులు పాల్గొన్నారు.

## నేడు వనపర్తిలో బ్రెస్ట్ క్యాన్సర్ పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం చెవుతాం)మంగళవారం మధ్యాహ్నం కలక్టర్ ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, వైద్య అధికారులు, ముస్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించి మామొగ్రాం నిర్వహణపై సూచనలు చేశారు.హైదారాబాద్ లోని ప్రముఖ క్యాన్సర్ హాస్పిటల్ యం.ఎన్.జే వారు డిసెంబర్ 18నాడు 10మంది వైద్య సిబ్బంది, బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ కు అవసరమైన పరికరాలతో వనపర్తి జిల్లాకు విచ్చేయనున్నారని, ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే వైద్య పరీక్షల నిర్వహణకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికులతో పాటు కడుకుంట్ల, గోపాల్పేట, పెద్దమందడి నుండి బ్రెస్ట్ క్యాన్సర్ అనుమానిత మహిళలు దాదాపు 200 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేయనున్నారని తెలిపారు. వైద్య సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులతోపాటు పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే మహిళలకు కనీస మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్, జిల్లా మున్సిపల్ కమిషనర్ పుర్ణచందర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రామచంద్ర రావు, ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులపై అక్రమ కేసులు...



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం చెపుతాం)కొడంగల్ లగచర్ల రైతులను అతికిరాతంగా అరెస్ట్ చేసి,జైల్లో నిర్భందించి, హింసలకు గురిచేసి, గుండె జబ్బు వచ్చిన కూడా,గిరిజన రైతును అతి కిరాతంగా ఒక ఉగ్రవాది వలే, చేతులకు బేడీలు వేసుకొని లగచర్ల రైతును నిర్బంధానికి గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వం, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు హక్కుల కోసం పోరాడి సాధించిన హక్కులను కాలరాస్తున్నారు అంటూ, దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ, ప్రజాస్వామ్య దేశంలో రైతులు ఎవరి భూములను వాళ్లు కాపాడుకొనుటకు హక్కు కల్పించాలికానీ, హక్కులను కాలరాస్తూ లగ చర్ల గ్రామ గిరిజన రైతుల భూములను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత బంధువుల కోసం ఫార్మాసిటీ నిర్మించి కోట్ల రూపాయలు సంపాదించుకొనుటకు వేసిన పథకం ఈ లగచర్ల రైతుల భూములను లాక్కోవడం దుర్మార్గమైన చర్య అతి కిరాతకంగా హత్య చేసిన హంతకులను 24 గంటల్లోనే బెయిల్ పై బయటికి పంపిస్తున్నారు మరి దేశానికి అన్నం పెట్టే రైతన్నలను అతి కిరాతకంగా 35 రోజులపాటు జైల్లో ఉంచి నిర్బంధించి, చిత్రహింసలకు గురి చేస్తున్నారు ఇదెక్కడి ప్రజా పాలన ? దుర్మార్గపు పాలన అని నిరసిస్తూ, ......ఈరోజు రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, కేటీఆర్ పిలుపుమేరకు,మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం నేడు వనపర్తి పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పలుసరమేష్ గౌడ్ అధ్యక్షతన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు, అంబేద్కర్ చౌరస్తా నందు అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ గారితో పాటు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ అధ్యక్షులు బి లక్ష్మయ్య, మాజీ మార్క్ ఫైడ్ డైరెక్టర్ విజయ్ కుమార్, పార్టీ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, పార్టీ ఉపాధ్యక్షులు నీల స్వామి, టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు, బండారు కృష్ణ, పెండెం నాగన్న యాదవ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, శాంతి రమేష్ నాయక్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ జెడ్పిటిసి ధర్మనాయక్, టిఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు సూర్యవంశం గిరి, టిఆర్ఎస్ మండల పార్టీ యువత అధ్యక్షులు చిట్యాల రాము, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూగురు మురళి సాగర్, టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి నాయకులు హేమంత్ ముదిరాజ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బిలి ప్రేమ్ కుమార్, టిఆర్ఎస్ పార్టీ గిరిజన నాయకులు, చంద్రశేఖర్ నాయక్, జాత్రు నాయక్,రవి నాయక్, బాబు నాయక్, జయరాములు నాయక్,టిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ నాయకులు సదుర్ల రమేష్ బాబు, రైతు నాయకులు పేట తిరుపతయ్య, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు యుగంధర్ రెడ్డి డాక్టర్ దానేలు, పార్టీ సీనియర్ నాయకులు నందిమల్ల రమేష్, టిఆర్ఎస్ పార్టీ కార్య నిర్వాహక కార్యదర్శి నక్క మహేష్, టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఏకే పాషా, మహమ్మద్ ఆరిఫ్ బాషా, ఎస్కే ఖయ్యూం, మహమ్మద్ సాదిక్, సయ్యద్ ముద్దు సార్, టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు, ఖాదర్, రఘు బంగాలే, లక్ష్మణ్ గౌడ్, శివప్రసాద్ గౌడ్, మంద రాము, సూర్యవంశం రామస్వామి, సూర్యవంశం ముని కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ నాయకులుదేగ మహేశ్వర్ రెడ్డి, లోకాజీరావు, అఖిలేంధర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బాలకృష్ణయ్య, సత్యం గౌడ్, తోట శ్రీను, విజ్జు, ఎన్ రాములు, తదితరులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలకు నినాదాలు ఇస్తూ అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.

## ప్రోగ్రెసివ్ ప్యానెల్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి

### - మార్పు కోసం మన కోసం ప్రోగ్రెసివ్ ప్యానెల్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో డిసెంబర్ 17 (నిజం చెపుతాం)ప్రోగ్రెసివ్ ప్యానెల్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించండి అని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని జర్నలిస్ట్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ఈనెల 18వ తేదీన జరుగుతున్న ఎన్నికల్లో అభ్యర్థిగా ఉన్న సీనియర్ పాత్రికేయులు మరియు సిటిజన్ ఇంగ్లీష్ దినపత్రిక సంపాదకులు ఉప్పు వీరాంజనేయులు విజ్ఞప్తి చేశారు మార్పు కోసం మన కోసం ప్రొఫెషనల్ ప్యానల్ ఎన్నికల బరి లోకి దిగిందని ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల్లో చారిత్రాత్మకమైనమని అన్నారు. ప్రోగ్రెసివ్ ప్యానెల్ లో పోటీ చేస్తున్న 9 మంది అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ కి జరుగుతున్న ఎన్నికల్లో ప్రోగ్రెస్ ప్యానెల్ తరఫున ఉప్పు వీరాంజనేయులు,అల్లం సైదారెడ్డి, డాక్టర్ తిరుపతి బొల్లం, మీసా శ్రీనివాస్,ఎన్.భూపాల్ రెడ్డి, సి వి వి సత్య పెద్దిరాజు పెద్దిరాజు జనరల్ కేటగిరీలో పోటీ చేస్తున్నారని ఆయన చెప్పారు. అదేవిధంగా మహిళల కేటగిరీలో ఎస్ యశోద మరియు పర్చూరు జమున పోటీలో ఉన్నట్టు వివరించారు. ఎస్సీ కేటగిరీలో పీటర్ జడ్డా పోటీ చేస్తున్నారని చెప్పారు. మార్పు కోసం,స్థలాల సాధన కోసం, నాన్ అలాటిస్ మరియు అలటిస్ రెండు కళ్ళుగా ప్రోగ్రెసివ్ ప్యానెల్ పోటీ చేస్తున్నదని ఆయన స్పష్టం చేశారు.బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలని,సంవత్సరాలు అధికారంలో ఉండి రెండుసార్లు గెలిచి,గౌరవ సభ్యులకు మొండిచేయి చూపారని ఆయన ఆరోపించారు. తాము గెలవగానే నాలుగు జర్నలిస్టుల కాలనీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తామని మౌలికవస్తులు కల్పిస్తామని అన్నారు. కొద్ది నెలల వ్యాధిలోనే నాన్ అలాంటి స్కూల్ స్థలాలు ఇప్పించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుడుతామని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

## మాట ఇచ్చాం మాట నిలబెట్టుకున్నాం



– రాజరికం లోను రాయల్టీ లోను ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ఇంగువ రమేష్.

భద్రాచలం డిసెంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి. సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:బూర్గంపాడు మండలం సారపాక మసీదు రోడ్డు లో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాల లో ఉన్నటువంటి పాఠశాల పిల్లలకు వండిపెట్టేటటువంటి సరుకుల స్టాక్ రూము తలుపులు పాడైపోయి స్టాక్ రూమ్ లో ఉన్న సరుకులను కోతులు ఇష్టం సారంగా పాడు చేస్తున్నాయి అని గాంధీ జయంతిపాఠశాల ఉపాధ్యాయులు ఇంగువ రమేష్.తెలియజేయడంతో స్పందించిన ఇంగువ రమేష్ తలుపులు వేయించే బాధ్యత నాది అదేవిధంగా స్కూల్లో ఏ సమస్య ఉన్ననాదృష్టికితీసుకువచ్చినట్లయితేఆపనులుత్వరగా అయ్యేలాగా చేసి పెడతానని ఆరోజున ఇంగువ రమేష్ మాట ఇవ్వడం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంతో సంతోషాన్ని వ్యక్తపరచిన పాఠశాల ఉపాధ్యాయులు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: డిసెంబర్ 17 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం సారపాక కార్యాలయంలో పాపినేని సరోజన అధ్యక్షతన జరిగింది ఆ సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు మహిళలకు బస్సు ఫ్రీగా అనేది తప్ప బస్సుల్ని పెంచలేదు మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు బస్సులో మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి ప్రభుత్వం తీసుకొచ్చిందని అన్నారు 2500 ప్రతి మహిళలకు నెలకి ఇస్తాన న్నది అమలు చేయలేదు ఉపాధి కార్మికులకు 12000 ఇస్తానీ అమలు కాలేదు ఆడపడుచులకు తులం బంగారం ఇస్తానన్నారు అది ఇవ్వలేదు కౌలు రైతులకు 12000 ఇస్తానన్నారు అది అమలు చేయలేదు రెండు లక్షల రుణమాఫీ పూర్తి చేయలేదు ఇంద్రమ్మ ఇల్లు ప్రతి ఒక్కరికి సర్వే చేసి నిరుపేద కుటుంబాలకి పారదర్శకంగా అందే విధంగా చూడాలని అన్నారు 4000 పింఛన్దారులకు ఇస్తానని అమలు చేయలేదు వికలాంగులకు 6000 ఇస్తానని అది అమలు కాలేదు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలతో పెద్ద ఎత్తున రానున్న కాలంలో పోరాటాలు ఉద్యమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లుమండల కమిటీ సభ్యులు భయ్యా రాము, పాండవుల రామనాథం, ఎస్ కే అబీదా, గుంటక కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కులను పంపిణీ




### - మాజీ ఎంపీపీ బోడమంగీలాల్ నాయక్
### - రాష్ట్ర నాయకురాలు మద్దిలేని స్వర్ణకుమారి

తిరుమలాయపాలెం డిసెంబర్ 17 ( నిజం చెపుతాం న్యూస్ )మండల పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు ఖమ్మం లోనీ రాష్ట్రమంత్రి వర్యులు పొంగులేటీ శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా నాయకులు తుంబురు దయాకర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మద్దినేనీ స్వర్ణ కుమారీ ఆదేశాల మేరకు మండల పరిధిలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కులను మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పోంగులేటీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చేక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ , వేంకటేశ్వర్లు, ఉపేందర్,కీరణ్, ప్రవీణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి



భద్రాచలం డిసెంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా లగచర్ల భూ సేకరణ బాధితులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లగచర్ల రైతాంగానికి న్యాయం చేయాలని రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ భద్రాచలం మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14000 ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్నా భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కుని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బిఆర్ఎస్ అండగా ఉందని తెలియజేశారువారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని గిరిజన పేద రైతాంగం పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరి నశించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు మండల పార్టీ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా మండల నాయకులు అయినాల రామకృష్ణ ,గుంజ ఏడుకొండలు, బత్తుల నరసింహులు, సోషల్ మీడియా అధ్యక్షులుఇమంది నాగేశ్వరరావు, గుంజ బాబు ,రాఘవ ,సోము దాసు ,రాసాల శివ, డానియల్ ప్రదీప్,బద్ధి,బాబి ,సలోమి ,ప్రియాంకరాణి ,తదితరులు ఉన్నారు.

# అక్రమ కేసులు ఎన్ని పెట్టిన రైతుల కోసం పోరాటం ఆగం


## - రైతుల పక్షాన నిరుపేదల వేంటా
## - బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తోడుగా ఉంటాం,

పాలేరు డిసెంబర్ 17 ( నిజం చెప్పుతాం న్యూస్ )బిఆర్ఎస్ రాష్ట్ర ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ఆదేశాలతోపాలేరు మాజీ శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాలతో పాలేరు నియోజకవర్గస్థాయి కొడంగల్ నియోజకవర్గం లగచర్ల రైతులకు సంఘీభావ నిరసన కార్యక్రమం రూరల్ మండలం తలంపాడులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని పూలదండలతో సత్కరించుకొని శ్వేత పత్రం అందించి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది,రూరల్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గం రైతులను బీసీ ఎస్సీ ఎస్టీ రైతులను జైల్లో అక్రమ కేసులు పెట్టి జైల్లో వేసిన రైతులను వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారిని విడుదల చేయాలని,గుండెపోటుతో ఉన్న రైతును కావాలని రైతుకు బేడీలు సంఖ్యలు వేసి వీర్యా నాయక్ నుజైలు పంపించిన వీర్య నాయక్ మరియు ఇంకా కొంత మంది రైతులనుకొడంగల్ మాజీ శాసనసభ్యులు గౌరవ పట్నం నరేందర్ రెడ్డి ని అక్రమ కేసులు పెట్టి రైతులకు అండగా ఉంటున్న పట్నం నరేందర్ రెడ్డి ని కూడా జైల్లో పెట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రేవంత్ రెడ్డి నిరంకుశ పాలన్నీ వ్యతిరేకిస్తూ ఈరోజు పాలేరు నియోజకవర్గం స్థాయిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు వారికి రాతపూర్వకంగా రాసి విన్నవించుకోవడం నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగినది అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో సత్కరించి నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న,నేలకొండపల్లి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఉన్నాం బ్రహ్మయ్య,కూసుమంచి మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు వేముల వీరయ్య. తలంపాడు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్వకేట్ ఆనంద్దిసిసిబి ఖమ్మం జిల్లా మాజీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్. రూరల్ మాజీ జెడ్పిటిసి ఎడవల్లి వర ప్రసాద్. ఏదులాపురం పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మణ్ నాయక్. బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు బోడా మంచానాయక్. ఎస్.కే చందు. పోలేపొంగు వెంకటేశ్వర్లు మరికంటి రేణు బాబు. ఎస్.కె అసిఫాశా. మల్లిడి వెంకన్న. మట్ట వెంకటేశ్వర్లు బాజీ మారెమ్మ గుడి తల్లి చైర్మన్. రూరల్ మాజీ వైస్ ఎంపీపీ దర్గయ్య.



కృష్ణారావు. సతీష్. సుడా డైరెక్టర్ సంజీవరెడ్డి. వెంకటేశ్వర్లు .కొండపల్లి మాజీ సర్పంచ్. ఇంకా మరి కొందరు నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొని నిరసన కార్యక్రమం తెలియజేసినారు

# రెవిన్యూ సదస్సు లో భూ సమస్య సమస్యలను పరిష్కరించుకోవాలి




## - గుండాల ఎంపీటీసీ.

భద్రాచలం డిసెంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎటపాక మండలం పురుషోత్తపట్నం,గుండాల గ్రామపంచాయతీలలో రెవిన్యూ సదస్సులో భాగంగా రెండు పంచాయతీలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో స్థానిక సర్పంచ్ లతో పాటు,గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ నుంచి డిసెంబర్ 8వ తేదీ వరకు 33 రోజులపాటు రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుంది కావునప్రజల భూములకు సంబంధించి, భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు, వారసత్వం పేర్ల నమోదు, సరిహద్దు భూ సమస్య, భూవిస్తీర్ణంలో తేడాలు, రీ సర్వే రికార్డుల నమోదు అయిన తప్పులు, కబ్జాలతో కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూముల పరాధీనం, వంటి వాటిపై వినతలు తీసుకొని పరిష్కారం చూపుతారు అని గుండాల ఎంపిటిసి తెలిపారు ఈ కార్యక్రమంలో, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, సర్పంచ్, గుండి సీతాలక్ష్మి, ఉపసర్పంచులు, రెడ్డి శ్రీనివాసరెడ్డి, తోట శశి కుమార్, తహసిల్దార్ కారం సుబ్బారావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ మరియు రెవెన్యూ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు మెడికల్ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీల ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా సీతారాం నియామకం



భద్రాచలం డిసెంబర్ 17 ( .నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల విజయ సీతారాం ఎన్నికైనారు ఈ సందర్భంగా జరిగిన రాష్ట్ర కమిటీ భారీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అలాగే జిల్లా అధ్యక్షులు డి నాగేశ్వరావు, వారి ఆధ్వర్యంలో సీతారాం,ని ఎన్నుకోబడినారు సీతారాం, 26 సంవత్సరాలుగా టీచరుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ప్రస్తుతం దుమ్ముగూడెం మండలం తూరు బాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు పి ఆర్ టి యు నాయకులు అభినందనలు తెలియజేశారు తెలియజేసిన వారిలో పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనకొండ శ్రీనివాస్ కారంపూడి దశం బాబు బెక్కంటి శ్రీనివాస్ తన్నీరు శ్రీనివాస్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వంశీ మోహన్ భద్రాచలం మండల అధ్యక్షులు కృష్ణ అభినందనలు తెలియజేశారు.

# పశు వైద్య శిభిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## - మండల పశు వైద్య అధికారి డాక్టర్ నేతాజీ



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ ప్రతి నిధి తుక్కా రెడ్డి డిసెంబర్ 17(నిజం చెపుతాం )ప్రతి పశు పోషకులు తమ పరిధిలో జరుగుతున్న ఉచిత పశువైద్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మనూర్ మండల పశు వైద్యాధి కారి డా నేతాజీ అన్నారు. మంగళవారం నాడు జిల్లా పశు ఘణభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ సహకారం తో కమల పూర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశుశిభిరం లో ఆయన పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వాటికి తగిన మందులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పాడి పశువుల పోషణ కాలనుగుణంగా వచ్చే వ్యాద్దుల నివారణకు టీకాలు వేసుకొవాలని మరియు దూడల పెంపకం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో గోపాల మిత్ర సూపర్ వైజర్ తుక్కా రెడ్డి. ఓ ఏస్ సంగప్ప. గోపాల మిత్రలు పి.సంతోష్. నాగేష్. పశు పోషకులు పాల్గొన్నారు చేసుకోవాలి

# తప్పుడు సమాచారాన్ని ప్రచారం చెయ్యడం సరికాదు

## - చీమలపాడు సోసైటీ అధ్యక్షులు.. తెల్లం కౌసల్య..

చర్ల డిసెంబర్ 17 (నిజం న్యూస్) తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయటం సరైనది కాదని చీమలపాడు సొసైటీ అధ్యక్షురాలు, మాజీ జడ్పీటీసీ ఇర్ప శాంత పేర్కొన్నారు.మంగళవారం కొయ్యూరు గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2021లో సారలమ్మ ఇసుక సొసైటీ అమోదం పొందిందని 98000 వేల క్యూబిక్ మీటర్ల ర్యాంపు రైజింగ్ కాంటాక్టరు నిర్లక్ష్యంతో మధ్యలోనే ఆగిపోయిందని 2022 కొయ్యూరు పంచాయతీలోని ఐదు గ్రామాలు కలసి చీమలపాడు, కొయ్యూరు, రేగుంట, సుందరయ్య కాలనీ, రామంజపురం ఐదు గ్రామాల ప్రజలు కలసి తమకు శిరిరాజు ఇసుక సొసైటీ పేరుతో ఉపాధి నిమిత్తం ఇసుక ర్యాంపు మంజూరు చెయ్యలని కలెక్టర్ ను కోరుతూ 329 సభ్యత్వాలు సైతం నమోదు చేసినట్లు తెలిపారు.గతంలో సారలమ్మ ఇసుక సొసైటీ లో 450 మంది సభ్యులు ఉన్నారనేది అవాస్తమని అందులో సభ్యత్వం ఉంటే తమను రిజెక్ట్ చెయ్యలని కానీ ఎందుకు చెయ్యలేదని ప్రశ్నించారు.సారలమ్మ సొసైటీకి తమకు ఎటువంటి సంభందం లేదని తెలిపారు... అవాస్తవామైన కథనాలు ఓ పత్రికలో రావడంతో గిరిజనుల



ఉపాధి కొల్పోయే పరిస్థితి ఏర్పడిందని సర్వేకు వచ్చిన అధికారులు.సర్వే చెయ్యకుండానే వెనుదిరిగారని అన్నారు.ఆ వార్త రాసిన పత్రిక సోదరులు అవాస్తమైన వార్తలు రాయకుడదని నిజ నిజాలు తెలుసుకుని రాయలని కోరారు.ఈ కార్యక్రమంలో సిరాజు సొసైటీ కార్యదర్శి ఇర్ప అరుణకుమారి, ఉపాధ్యక్షులు ఎలగల సుజాత, గ్రామ పెద్దలు కోరం సాంబేశ్వరరావు, ఇర్ప భద్రయ్య, సుందరయ్య



కాలనీ గ్రామ పెద్దలు పాలెం నాగరాజు, పూనెం లింగయ్య, కాక రామకృష్ణ, రామంజపురం గ్రామ పెద్దలు ఎలగల గోపి, ఎలగల ప్రసాద్, కనితి రాజు, ఇర్ప సత్యనారాయణ, చీమలపాడు మడప రామరావు, ఇర్ప బాబురావు, గ్రామ మహిళాలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలి..

## - బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం.. బిఆర్ఎస్

చర్ల డిసెంబర్ 17 (నిజం న్యూస్) బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భద్రాద్రి కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీ రేగా కాంతారావు డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానె రామకృష్ణ గార్ల ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅరాచక, దుర్మార్గ నికృష్టమైన ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు.చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన నికృష్టపు ప్రభుత్వం రేవంత్‌రెడ్డిదని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల



చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చింతా నాగబాబు బిసి సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు ఎస్టీ సెల్ అధ్యక్షులు తుర్రం రవి కుమార్ ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు చర్ల టౌన్ యూత్ కార్యదర్శి కుక్కడప్పు



సాయి పంజా రాజు కాకి అనిల్ తడికల బుల్లబ్బాయి కేప గణేష్ అంబోజీ సతీష్ సృజన్ ఆర్ఎంపి రాజు తోట మల్ల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకలు...

## - పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క
## - రావినూతల, శాంతి శాంతి నిలయంలో కేక్ కట్టింగ్

బోనకల్ మండల పరిధిలో రావినూతల చర్చి, బోనకల్ మానసిక వికలాంగుల కేంద్రం పరిధిలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన గ్రాండ్ సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రివర్యులైన లి మల్లు భట్టి విక్రమార్క లి సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సభలో నందినివిక్రమార్క మాట్లాడుతూ ఏసుక్రీస్తు ఎలప్పుడూ ప్రేమను,కరుణను,క్షమను కలిగి ఉండాలని బోధించారని తెలిపారు.ప్రతిఒక్కరూ క్షమాగుణంతో సర్వ ప్రాణులను ప్రేమిస్తే యావత్ ప్రపంచం సుఖఃశాంతులతో ఉంటుందని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేబోలు వెంకటేశ్వర్లు,రమ ప్రారంభించారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, మదిర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమ, వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు బిపి నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్, నిర్వాహకులు ఏమోను, శాంతి నిలయ సిస్టర్ ఆల్పి, శాంతి నిలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు,





# ఘనంగాపెన్షనర్స్ డే.సన్మాన కార్యక్రమం...

భద్రాచలం డిసెంబర్ 17 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ది 17 12.2024న.ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కమిటీ కార్యాలయంలో అధ్యక్షులు బందువెంకటేశ్వరరావు,మాట్లాడుతూ ఈనాడు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందటానికి కారకుడు అయినా డీఎస్ నకారా అని డిఎస్ నకారా పెన్షన్ దారుల కోసం చేసిన న్యాయపోరాటం ఆయనకు విశేష మైన గుర్తింపు లభించుటకు కారణం అయ్యిందిఅని వారి పోరాట ఫలితమే ఈనాడు పెన్షనర్లు పెన్షన్ పొందుట జరుగుతుందని అన్నారు. మంగళవారంనకారా కి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడు పెన్షనర్లకు సాధించి పెట్టిన రాజ్యాంగబద్ధమైన పెన్షన్ హక్కులను కాపాడుకోవటమే మనం ఆయనకు ఇచ్చేటువంటి ఘన నివాళి అని అన్నారు. అనంతరం గంజి బాబు,మరియు గండేపల్లి సీతారత్నం గార్లను పూలదండలతో శా లువలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్ రాజబాబు. బద్రీనాథ్. గంజి బాబు తదితరులు కూడా ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బంధు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి



కృష్ణమూర్తి, నవోయం కోశాధి కారి. నాళం సత్యనారాయణ.సుబ్బయ్య చౌదరి.ఎస్ రాజబాబు. టి శివ ప్రసాద్. వి రంగయ్య. విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం. రాంబ్రహ్మాచారి. కృష్ణ. బి రాజు. అక్కయ్య.పంపనసత్యనారాయణ. చంద్రావతి.శిరీష.బంధు నరసింహారావు.దుర్గాప్రసాద్. పురుషోత్తం.రాంబాబు మరియు అధిక సంఖ్యలో పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

## - మందముల పరమేశ్వర్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్డిసెంబర్ 17( నిజం చెబుతాం )ఉప్పల్ డివిజన్ పరిధిలోని స్వరూప్ నగర్ కాలనీకి సంబంధించిన నర్సమ్మ గారి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి ,నవీన్ తెలియజేయడంతో...అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?1,50,000/- ,ఉప్పల్ భారత్ నగర్ కు చెందిన నిక్షయంతి ?1,00000/-రూపాయలు మంజూరు చేయించి, ఈరోజు ఎల్ ఓ సి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారుఈ కార్యక్రమం లో బజారు జగన్నాథ్ గౌడ్,తుమ్మల దేవి రెడ్డి కుమార్ ,హరి బాబు,సారయ్య తదితరులు పాల్గొన్నారు

# చిలుక నగర్ లో అధ్వాన్న పరిస్థితుల్లో డ్రైనేజీ సమస్యలు



### - పట్టించుకోని అధికారులు నాయకులు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( నిజం చెబుతాం )చిలుక నగర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం బొడ్రాయి దగ్గరలో పెద్ద బాయి దగ్గర డ్రైనేజీ మ్యాన్వల్ పూర్తిగా కుంగిపోయిప్రవమాధకరంగా మారింది ఈ దుస్థితి గురించి పలుమార్లు అధికారులకు రాజకీయ నాయకులకు తెలిపిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు ఇలాంటి పరిస్థితులు వార్డు మొత్తములో కోకొల్లలుగా వున్నాయి అయినా ముఖ్యంగా వార్డ్ ఆఫీసు పరిధిలోని చుట్టుపక్కల అన్ని దారులు ఇదేవిధంగా వుండడం చాలా దురదృష్టకరం ప్రతి కార్యక్రమానికి ఈ బొడ్రాయి దారి గుండానే అధికారులు రాజకీయ నాయకులు నిత్యం రాకపోకలు సాగిస్తారు కానీ పక్కనే వుండే ఈ దూస్థితులను మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అయినా కూడా ఏ ఒక్కరూ కూడా బాధ్యతగా పట్టించుకోవడం లేదు అధికారులు నాయకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సిగ్గుచేటు కావున ఇకనైనా మీరు కళ్ళు తెరుస్తారని భావిస్తున్నాము లేని యెడల ఈ పరిస్థితులపై జిహెచ్ఎంసి ఆఫీసు ముట్టడికి పిలుపునివ్వడం జరుగుతుంది అని చిలుక నగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి సంఘీ స్వామి యాదవ్ అన్నారు, ఇకనైనా ఇలాంటివి వుండకుండా అధికారులు రాజకీయ నాయకులు బాధ్యతగా ఉంటారని భావిస్తున్నాము.

# ఇందిరామ్మ రాజ్యంలో రైతులకు సంకెళ్లు ఉప్పల్ బిఆర్ఎస్ పార్టీ

### - ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం - లాటి రాజ్యం లూటీ రాజ్యం

### - ఇందిరమ్మ రాజ్యం రైతుల పాలిట శాపం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( నిజం చెబుతాం )బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ శాసనసభ సభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని రాగిడి లక్ష్మారెడ్డి కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నల్ల కండువాలతో లగచర్ల రైతుల అక్రమ అరెస్టులకు నిరసనగా ఉప్పల్ రింగ్ రోడ్డులోని డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు బాధ్యులు రాగడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ లోని లగచర్ల రైతులు తమ భూమిని తామే సాగు చేసుకుంటామంటే, లేదు కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ రెడ్డి నియంతృత్వ అరాచక పరిపాలన లో దళిత రైతులను అక్రమంగా అరెస్టు చేసి గత నెల రోజులుగా వారిపైన థార్డ్ డిగ్రీ ప్రయోగిస్తూ ఒక టెర్రరిస్టుల్లాగా జైల్లో బంధించి హింసిస్తున్నారు, రాజ్యాంగబద్ధంగా వారికి న్యాయం చేసి, వెంటనే విడుదల చేయాలని, బేశరతుగా ముఖ్యమంత్రి వారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ కార్పొరేటర్లు జక్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, శాంతి సాయిజన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ గంధం జోష్ణ నాగేశ్వరరావు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ,ఉద్యమ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగ నాయకులు, మహిళ నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసిన పీర్జాదిగూడ బీఆర్ఎస్ నాయకులు

### - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి.





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( నిజం చెబుతాం )అరాచక, దుర్మార్గ, ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు నలుపు రంగు కండువాలు ధరించి నిరసన వ్యక్తం చేస్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెయ్యని తప్పునకు,కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు,తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం జైల్లో పెట్టిందని దుయ్యబట్టారు. తమ భూములు ఇవ్వబోమంటే వారి పై అప్రజాస్వామికంగా కేసులు పెట్టి, వారిని థర్డ్ డిగ్రీ టార్చర్‌కు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్, మహిళాఅధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభుత్,మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, ఆంజనేయులు, గడీల జగన్ రెడ్డి, యాసారం శ్రీనివాస్, బుల్లెట్ శంకర్, పింగళి జోగిరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమేష్, బత్తుల కిరణ్, శ్రీరాములు, సరస్వతి, పల్లవి, ఇందిరా, లవణ్య, కళ్యాణి మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ బగాయత్ కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( నిజం చెబుతాం )రామంతపూర్ భగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రత గా ఉండడం వలన విష జ్వరాల బారిన పడుతున్నారని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 71,40,000 వ్యయంతో డ్రైనేజీ లైను మంజూరు చేయించడం జరిగింది వారు మంగళవారం మాజీ కార్పొరేటర్ గంథం జోత్స్న నాగేశ్వరావు తో కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసులతో మాట్లాడి కాలనీలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటన్నిటిని త్వరలో పరిష్కరిస్తానని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు జహాంగీర్ -గౌరవ అధ్యక్షులు ,స్వామీ -కాలనీ అధ్యక్షులు ,మహేశ్వర్ రెడ్డి -గౌరవ అధ్యక్షులు ,నరసింహ రెడ్డి ,విజేందర్ రెడ్డి ,నాగేష్ ,రాములు ,మల్లేష్ ,జాన్ ముల్లార్ ,శోభన్ ,కాశం గౌస్ బిఆర్ఎస్ నాయకులు సురం శంకర్ ,చాంద్ పాషా ,నరేష్ ,బోసాని పవన్ ,ప్రశాంత్ గౌడ్ , మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,అనంద్ , సాయి ,సురేష్ తదితరులు పాల్గోన్నారు .....

# ప్రభుత్వ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థుల భవిష్యత్

### - దినదిన గండం బిజెపి మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ డిసెంబర్ 17 ( నిజం చెబుతాం )మేడ్చల్ నియోజకవర్గం కీసర బీసీ బాలికల గురుకులంలో విద్యార్థినులకు విద్యార్థినిలకు ఎలకలు కరిచిన ఘటనపై గురుకులంలోకి బాధిత విద్యార్థినులను బిజెపి సీనియర్ నాయకులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి కీసర మండల నాయకులు నల్ల వెంక రెడ్డి గార్లతో కలిసి పరామర్శించే ప్రయత్నం చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఘట్కేసర్ మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, విద్యార్థినులను కలిసే ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో అసమర్థ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో అనునిత్యం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం పరిపాటి అయ్యింది తెలంగాణలో మనుషులు ఎనుకున్న ప్రభుత్వం ఎలకలు పిల్లలు లాంటి జంతుజాలం వైపున ఉన్నటుగా వ్యవహరిస్తుంది,సంక్షేమ హాస్టళ్ళు విద్యను అభ్యసించే విద్యార్థినుల కొరకు కాకుండా ఎలుకలకు నివాసాలు ఉన్న పరిస్థితి తేటతెల్లం అవుతుంది అని పోలీసుల ద్వారా తమను అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు..ఇట్టి విషయాలు ప్రజా బహుళ్యంలోకి వస్తె రేవంత్ సర్కారు పతనం కాయం అవుతుందనే బయంతో వాటిని మరుగున పరిచే ప్రయత్నం చేస్తున్నారు,ఎలుకలు కరిచి 7 మంది విద్యార్థినులు టీటీ ఇంజెక్షన్లు తీసుకున్నట్టు ప్రభుత్వ ఆసుపత్రి రికార్డులు స్పష్టం చేస్తుంటే పోలీసులు,అధికార్లు మాత్రం బొంకుడు సమాధానాలతో మభ్య పెడుతున్నారు,ఒకవైపు ఇట్లాంటి హీనమైన పరిస్థితులు ఉంటే డైట్ చార్జీల పెంపు,కామోస్టిక్ చార్జీల పెంపు అని పాలభిషేకాలు చేయించుకోవడం సిగ్గుమాలిన చర్య.పరిస్థితులు మెరుగు పడే వరకు తెలంగాణ విద్యార్థి సమాజం పక్షాన పోరాటం కొనసాగుతుంది.

# ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణి





వెల్గటూర్ డిసెంబర్ 17(నిజం చెపుతాం ) వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయనిది చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ ఆదేశాల మేరకు ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా 111 మంది లబ్దిదారులకు రూ. 30లక్షల 19వేల రూపాయల విలువ గల చెక్కులు పంపిణి చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక, వైస్ చైర్మన్ తిరుపతి, ఎమ్మార్వో, ఎంపిడీఓ, ఎంపిఓ, వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తాడిపత్రి శైలేందర్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల గోపాల్ రెడ్డి, పొనుగోటి రామ్మోహన్ రావు, మాజీ సర్పంచులు మెరుగు మురళి గౌడ్, చక్రిధర్, గూడా రాంరెడ్డి, మాజీ ఎంపిటిసిలు అనుమాల మంజుల, రంగు తిరుపతి, మాజీ ఉపసర్పంచులు, పుదారి రమేష్, బండెలు ఉదయ్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు, %సూవీజ% డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, పోలోజు శ్రీనివాస్, సప్ప లింగయ్య, బిసగోని హరీష్, జగదేవపేట గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతి, మన్నే జితేందర్, వెంకటస్వామి, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, శ్రవణ్ రెడ్డి, గోపతి నరేష్, గుమ్ముల వెంకటేష్, మేడి మల్లేష్, బిడారి భూమయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణకు సహకరించే పార్టీలను బొంద పెడతాం జిల్లా అధ్యక్షులు టి దేవరాజ్



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి డిసెంబర్ 17 (నిజం చెపుతాం )వర్గీకరణకు సహకరించే పార్టీలను బొంద పెడతామని ఉమ్మడి మెదక్ జిల్లా ఉపధ్యక్షులు తలారి దేవరాజు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశంలో మనువాద పార్టీ ఎస్సీలను చీల్చడానికి భారత రాజ్యాంగానికి మార్చి, రిజర్వేషన్ లను తొలగించడానికి కుట్రలో భగమన్నారు. మాల మాదిగలు కలిసి ఉంటేనే హక్కులను సాధించుకుంటామన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ ఇచ్చిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే మాల మాదిగలం కలిసి ఉంటేనే హక్కులు సాధించుకుంటామని, రాజ్యాధికారం వైపు అడుగు లేస్తామన్నారు. రానున్న రోజుల్లో మనువాద పార్టీలకు బుద్ధి చెబుతామన్నారు. దళితులం చీలిపోతే కూలిపోతామని, కూలిపోతే హక్కుల్ని కోల్పోతామన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



పేరు: వసంత్, కళ్యాణపురం, పాములపల్లి రోడ్ దగ్గర ఆక్సిడెంట్ అయ్యింది. మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తీసుకొని వెళ్లినట్లు సమాచారం. అబ్బాయికి తెలిసిన వాళ్ళకి సమాచారం ఇవ్వండి

# కోతుల బెడద నివారణలో ధూపహాడ్ గ్రామం ఆదర్శం



పెన్ పహాడ్,డిసెంబర్ 17(నేజంచెప్పుతం కోతుల బెడద నివారణలో మండల పరిధిలోని దుపహాడ్ గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవచ్చు. గడిచిన ఐదు సంవత్సరాల క్రితం ధూపహాడ్ గ్రామంలో కోతులు విపరీతంగా ఉండేవి. కోతుల వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. కోతుల వలన కిరాణా దుకాణం వారు, వృద్ధులు, చిన్నారులు, రైతుల ను తీవ్ర భయభ్రాంతులకు గురి చేసేవి.అది గమనించిన సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు గ్రామపంచాయతీ పాలన వారు స్పందించి గడిచిన 5 సంవత్సరాల క్రితం గ్రామంలోకి ఒక కొండంగిని తీసుకొచ్చి గ్రామంలో ఉన్న కోతులను ఊరి బయటకి అరణ్యంలోకి తరలించారు. అప్పటినుండి ఇప్పటివరకు ఆ గ్రామంలో కోతుల బెడదనేది లేదు.ప్రస్తుతం ఆ గ్రామ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో జీవిస్తున్నారు. ఒకప్పుడు మండల కేంద్రంలో కోతుల వలన పూరి గుడిసె దగ్ధమైన సంఘటన మనందరికీ విధితమే. దీని ద్వారా ఆస్తి నష్ట వాటిల్లింది. తృటిలో తప్పిన ప్రాణాపాయం ఎంతోమందిని కోతులు గాయపరిచినది కావున మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో కోతుల బెడద నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత

### - మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి..



మాడ్గుల డిసెంబర్ 17 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలో ని సంద్రాల గడ్డ తాండకు చెందిన లక్ష్మణ్ నాయక్ కు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి 32 వేల చెక్కును మంగళవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ ఏఎంసి చైర్మన్ భట్టు కిషన్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కొల్కులపల్లి మాజీ వార్డు సభ్యులు ఏనుక శ్రీశైలం, గ్రామస్థులు పల్లె శ్రీనుగౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్,ఆరోగ్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంగర్ హౌస్ సంఘం రామాలయం నుంచి అయోధ్యకు శ్రీరామ స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర...

## - 30న అయోధ్య రామాలయంలో శ్రీరామ స్వర్ణ పాదుకలకు ప్రత్యేక పూజలు...

గండిపేట్, డిసెంబర్ 17 (నిజం చెపుతాం): సంగం రామాలయం నుంచి అయోధ్యకు శ్రీరామ స్వర్ణ పాదుకలు పాదయాత్రను అంగరంగ వైభవంగా లంగర్ హౌస్ సంగం రామాలయం మఠాధిపతి రాహుల్ దాస్ బాబా, చిలుకూరు బాలాజీ దేవాలయం రామదాసు రామదీక్ష గురు పీఠం శ్రీ సురేష్ ఆత్మారామ్ మహారాజులు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామ దీక్ష, శ్రీరామ స్వర్ణపాదుకల పల్లకి పాదయాత్ర రామరాజ్యం ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు నంగి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పాదయాత్రలో వారు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా జరగబోయే శ్రీరామ దీక్ష, స్వర్ణ పాదుకల పల్లకి పాదయాత్ర ఈ ఆలయం నుంచి శ్రీకారం చుట్టడం మహా అద్భుతం అని తెలిపారు. శ్రీరామచంద్రుడు దేశ భక్తి చాటిన విధానాన్ని, రామ దీక్షతో మనమంతా చాటే విధంగా మన భాగ్యనగరంలోని లంగర్ హౌస్ నుంచి అయోధ్య నగరానికి కాలినడకన స్వర్ణ మయమైన రామ పాదుకలను పల్లకిలో మూసుకుంటూ 14 రోజులపాటు పాదయాత్ర చేస్తూ అయోధ్య రామాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భరతుడు రాముడి పాదుకలతో 14



సంవత్సరాలు అయోధ్యను పాలించిన విధానాన్ని, 14 సంవత్సరాలు రాముడు వనవాసం చేసిన విధానాన్ని పరిగణనాల్లోకి తీసుకొని, 14 ఉన్నటువంటి విశిష్టతను, 14 రోజుల పాదుకల పల్లకి పాదయాత్రను



చేపట్టడం అదృష్టమని నంగి దేవేందర్ రెడ్డి అన్నారు. 30వ తేదీన అయోధ్య రామ మందిరంలో స్వర్ణ పాదుకలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాదు బిజెపి పార్లమెంటు కన్వీనర్ ఆల్వాల్ ఇంద్రసేనారెడ్డి, బిజెపి గోల్కొండ జిల్లా కార్యవర్గ సభ్యులు పూర్ణ చంద్రరావు, శోభ పాండే తదితరులు పాల్గొన్నారు.

# "లక్కీ" వైన్స్ షాపులో "దొంగల హల్ చల్ "




## - షాద్ నగర్ బైపాస్ కేశంపేట్ రోడ్డులో లక్కీ వైన్స్ లో ఘటన

షాద్ నగర్ నిజం చెపుతాం డిసెంబర్ 17 రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కేశంపేట రోడ్ బైపాస్ సమీపంలోని "లక్కీ వైన్స్" షాపులో అర్ధరాత్రి దొంగలు తమ హస్త వాటాన్ని ప్రదర్శించారు. బాధితుడు వైన్స్ యజమాని కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సుమారు 12 గంటల సమయంలో వైన్ షాప్ వెనుక నుండి తలుపును గడ్డపారతో పగలగొట్టి లోపలికి వచ్చారని తెలిపారు. పగలగొట్టిన గడ్డపారను అక్కడే వదిలేసి వెళ్లారని, దొంగలించిన మొత్తం 5000 రూపాయలు, విలువైన లిక్కర్ దొంగలించారని దాని విలువ మరో 20వేల రూపాయలు ఉంటుందని అన్నారు. సిసి నిఘా నేత్రాలు ఉన్నప్పటికీను సీసీ నిఘా నేత్రాలను మరియు డివిఆర్ లో ఉండే హార్డ్ డిస్క్ తో సహా ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయాడు..

# సర్పంచుల పెండింగ్ బిల్లుల పాపం బిఆరెస్ దే



## - వారికి న్యాయం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది...
## - మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్..

మాడ్గుల డిసెంబర్ 17 (నిజం చెపుతాం): రాష్ట్రంలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల పాపం గత బీఆర్ఎస్ సర్కార్ దేనని మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాట్ల యాదయ్య గౌడ్,సుద్ధపల్లి మాజీ సర్పంచి గ్యార నరసింహలు అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల గురించి పట్టించుకోని అప్పటి ప్రభుత్వ పెద్దలు ఇప్పుడు అసెంబ్లీలో సర్పంచ్ ల పెండింగ్ బిల్లులపై మొసలి కన్నీరు కార్చడం అసెంబ్లీ నుండి వాకౌట్ చేయడం హాస్య స్పదంగా ఉందని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం నుండి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను కూడ దారి మళ్లించి,సర్పంచ్ లను ఇబ్బందులకు గురిచేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు.అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల సమస్యలు పట్టని బీఆర్ఎస్ నేతలు, అధికారం కోల్పోయాక మొసలి కన్నీరు కార్చడం, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం, కాళ్ళల్లో కట్టెలు పెట్టడం మానుకోవాలని హితవు పలికారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సర్పంచ్ ల పెండింగ్ బిల్లుల సమస్యలను పరిష్కరిస్తుందని త్వరలోనే బిల్లులను చెల్లిస్తుందని వారు తెలిపారు.

# డిసెంబర్ 21న ఉద్యమ కళాకారుల ఫోరం సభను విజయవంతం చేయండి




వలిగొండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా విస్తృత సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తమ్మడి పద్మారావు హాజరై తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమంలో భాగంగా ఉద్యమ కళాకారుల నాయకులు యెల్ల పోశెట్టి సమక్షంలో నిర్వహించే కళాకారుల హక్కుల సాధన ఉద్యమానికి డిసెంబర్ 21న సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ కు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా ఇన్చార్జి రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న, జిల్లా అధ్యక్షులు గంధమల్ల బాలయ్య, ఉమ్మడి నల్లగొండ జిల్లా మహిళా విభాగం అధ్యక్షులు గంధమల్ల మల్లమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు చెరుపల్లి బత్తిని రవిందర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దులు, జిల్లా సాంస్కృతిక కార్యదర్శి మల్లం వెంకటేశం, కళాకారుల విభాగం జిల్లా నాయకులు సురుపంగా గణేష్, కదిరేని స్వామి జిల్లా కార్యదర్శి, వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగొని శ్రీనివాస్ గౌడ్, పుసుకూరి లింగస్వామి, ఆయటిపాములు పుష్ప, దండ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# మిస్ అయిన మృతుని ఆటో పట్టివేత

వలిగొండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం వై జంక్షన్ వద్ద మంగళవారం రోజు పోలీసులు వాహనాలు తనిఖీలో భాగంగా వానాలను తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్లు లేని బజాజ్ ఆటో అనుమానాస్పదంగా వస్తుండగా గమనించి దానిని ఆపి అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులని విచారించగా వారు పొంతన లేని సమాధానం ఇవ్వగా వారిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి విచారించగా ఈ విచారణలో వారి పేరు చెన్న సత్యనారాయణ, చెన్న నరేష్ గా తెలిపారు. వీరు ఇరువురు ఆటో డ్రైవర్ గా ఆటోలను నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. వీరి గ్రామం కుమ్మరి బస్తి సుల్తాన్పూర్ అమీన్పూర్ మండలం సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు వీరు ఇరువురు ఈనెల 8న భువనగిరిలో ఒక ఆటోను కిరాయికి మాట్లాడుకుని వలిగొండ మండలంలోని వేములకొండ గుట్టకు వచ్చి ఆటో డ్రైవర్ కు మద్యం త్యాగించి ఆటోడ్రైవర్ మత్తులోకి వెళ్ళాక వలిగొండ నుండి భువనగిరి వైపు వెళ్లే రోడ్డు మార్గమధ్యంలో రోడ్డు పక్కన ఆటో ఆపి ఆటో డ్రైవర్ ను బెదిరించి ఆటో గుంజుకొని పారి పోయారు. ఆరోజు దొంగలించిన ఆటోను ఆంధ్రాలో అమ్ముకొనుటకు వెళుతుండగా నాగారం వై జంక్ వద్ద వారిని పట్టుకుని విచారించగా నేరం ఒప్పు కున్నందున వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ తెలిపారు.

# వర్తక వ్యాపార సంఘం నూతన కమిటి ఎన్నిక



వలిగొండ డిసెంబర్ 17 (నిజం చెపుతాం) వలిగొండ పట్టణ కేంద్రంలోని వర్తక వ్యాపార సముదాయ సంఘం ను ఏర్పాటు చేసి మంగళవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. వర్తక వ్యాపార సముదాయం సంఘం నూతన కమిటీ గౌరవ అధ్యక్షునిగా కొండపర్తి బాలచారి, అధ్యక్షునిగా బెలిదె శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శిగా వంగరి రమేష్, కోశాధికారిగా గజ్జెల అమరేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పిశెట్టి సంతోష్ కుమార్, ములుగు రవి గుప్తా, రచ్చ శ్రీనివాస్, గంజి నారాయణ, గంజి బాలనరసింహ, దాసోజు వెంకటాచారి, నామాల జగన్, బోగ రవి, పులుసం ధనుంజయ్య, చంద్రగిరి అరుణ్, బుగ్గ ఉదయ్, బత్తిని అరుణ్, గంజి వెంకటేశం, రేగూరి అమరేందర్, ఆదిమూలం గోపి, సోమేశ్, కీర్తి వెంకటేశం, దొంత మహేష్ వివిధ వ్యాపారాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి రూ. 43 వేల 42 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

## - నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం పట్ల మంత్రి సుభాష్ హర్షం




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం )డిసెంబర్ 17:నిజం న్యూస్.. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను ఆదుకునేందుకు అనుగుణంగా వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 43 వేల 42 కోట్లు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి సుభాష్ అన్నారు. మంగళవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామచంద్రపురం నియోజవర్గ పరిధిలో ఉన్న 18 నీటి సంఘాలు, 4 డిస్ట్రిబ్యూటరీ అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికల్లో ఉమ్మడి కూటమి రైతులు ఏకగ్రీవం కావడం శుభ పరిణామం అని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూ, పంట రైతుల నుంచి కొనుగోలు చేసిన 24 గంటల లోపే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తున్నామన్నారు. గత వైసిపి పాలనలో రైతుల సమస్యలను గాలికి వదిలేసారని మంత్రి సుభాష్ విమర్శించారు. అన్నదాతను అన్ని విధాలా ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో ఉందన్నారు. వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నిస్తూ బడ్జెట్లో 43 వేల 42 కోట్ల రూపాయలు కేటాయించడం రైతుల పట్ల తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు. రైతాంగానికి మేలు చేసే నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కృషి చేసిన రైతాంగానికి, కూటమి నాయకులందరికీ, ఎన్నికైన అధ్యక్షులు, ఉపాధ్యక్షులకు మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# రెండో రోజు కబడ్డీ మ్యాచ్ లో తలపడుతున్న భూపాలపల్లి, చిట్యాల జట్లు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) డిసెంబర్ 17:జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజు సీఎం కప్ జిల్లా స్థాయి క్రీడలు ముమ్మరంగా కొనసాగాయి. రెండవ రోజు బాల బాలికలకు వాలీబాల్, కబడ్డీ, ఖోఖో అథ్లెటిక్స్, ఫుట్ బాల్ , చెస్, హాకీ పోటీలు నిర్వహించగా క్రీడాకారులు ఎంత ఉత్సాహవంతంగా క్రీడా పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను చూపారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ చిర్ర రఘు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడలను నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే గత రెండు రోజులుగా అంబేద్కర్ క్రీడా మైదానంలో జిల్లాస్థాయి సీఎం క్రీడలు నిర్వహిస్తున్నామని, క్రీడాకారులు అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆయా మండలాల నుండి వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పించామన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో నిర్వహించే సీఎం కప్ క్రీడల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ కార్యాలయ సిబ్బంది సాగర్, జిల్లాలోని బీఈడీ, పీఈటీలు రమేష్, రాజన్న, సాంబమూర్తి, నిరుపటి అజయ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ యాంకరేజ్ పోర్టులోని స్టెలా ఎల్ నౌకలో 1320 టన్నుల పిడిఎస్ రైస్ ఉన్నట్లు గుర్తించారు

కాకినాడజిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) డిసెంబర్ 17: కాకినాడ యాంకరేజి పోర్టులోని స్టెల్లా ఎల్ నౌకలో 1320 టన్నుల పిడియస్ బియ్యం ఉన్నట్లుగా మల్టీ డిసిప్లినరీ టీమ్ తనిఖీలో నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి... జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి మీడియా ప్రతినిధలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించి పిడియస్ బియ్యం అక్రమ ఎగుమతుల నిరోధ చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత నెల 29వ తేదీన యాంకరేజి పోర్టులో ఎగుమతి కొరకు లోడ్ చేసిన స్టెల్లా ఎల్ నౌకలో తాను జరిపిన తనిఖీలో 640 టన్నులు రేషన్ బియ్యం గుర్తించిన నేపద్యంలో, నౌకలోని మొత్తం బియ్యాన్ని తనఖీ చేసేందుకు ఏర్పాటు చేసిన 5 శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ టీమ్ ఏర్పాటు చేసామన్నారు. ఈ టీమ్ స్టెల్లా ఎల్ నౌకలోని మొత్తం 4 వేల టన్నుల బియ్యాన్ని 12 గంటల పాటు తనిఖీ చేసి నమూనాలు సేకరించిందని, ఈ నమూనాలా లాబ్ పరీక్షలలో నౌకలోని 3వ కంపార్టుమెంట్ లో ముందు గుర్తించిన 640 పిడియస్ బియ్యంతో పాటు మరో 680 టన్నులు పిడియస్ బియ్యం ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ బియ్యం సత్యం బాలాజీ రైస్ ఎక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ సంస్థకు చెందినదిగా గుర్తించడం జరిగిందని, ఈ బియ్యాన్ని సదరు సంస్థ ఎక్కడ నుండి, ఎవరి నుండి తెచ్చి ఎగుమతి చేస్తున్నారో విచారణ చేస్తున్నామని ఆయన తెలియజేశారు. స్టెల్లా ఎల్ నౌకలో గుర్తించిన 1320 టన్నుల పిడియస్ బియ్యాన్ని నౌక నుండి అన్ లోడ్ చేయించి యాంకరేజి పోర్టు సీజ్ చేస్తుందన్నారు. పిడియస్ బియ్యం అన్ లోడింగ్ కు 24 నుండి 48 గంటలు సమయ పడుతుందని, అన్ లోడింగ్ అనంతరం సక్రమంగా ఎగుమతి చేస్తున్న 12 వేల టన్నుల బియ్యాన్ని నౌకలో లోడింగ్ కు అనుమతిస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌకను రిలీజ్ చేసే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదను, ఎపుడు రిలీచ్ చేసేది మరల తెలియజేస్తామని ఆయన తెలిపారు. పేదల కొరకు నిర్ధేశించిన బియ్యం




అక్రమ తరలింపును పూర్తిగా అరికడతామని, జిల్లాలో ఏ గొడౌను, రైసుమిల్లు, ట్రేడర్ వద్దగాని, ఆటో నుండి షిప్పు వరకూ ఏక్కడ ఉన్న సీజ్ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. కాకినాడ యాంకరేజి పోర్టు నుండి గాని, డీప్ వాటర్ పోర్ట్ నుండి గాని ఒక్క గ్రాము పిడియస్ బియ్యం కూడా దేశం దాటి బయటికి వెళ్లకుండా నిరోధిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే నిజాయితీగా వ్యాపార కార్యకలాపాలు జరిపే ఎగుమతి దారులకు, బార్జి వర్కర్లకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌక ఉదంతం వల్ల యాంకరేజి పోర్టు నుండి ఎగుమతి కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం, నష్టం కలుగలేదని, ప్రస్తుతం 11 నౌకలు ఈ పోర్టులో ఎగుమతులకు సిద్దంగా ఉన్నాయన్నారు. అలాగే యాంకరేజి పోర్టు ఎగుమతి సామర్థ్యం పూర్తిగా వినియోగించుకున్నాకే, బియ్యం ఎగుమతులను డీప్ వాటర్ పోర్టు ద్వారా అనుమతించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గత జూన్, జూలై నుండి బియ్యం రవాణాకు సంబంధించి 13 కేసులు నమోదు చేయడం జరిగిందిన్నారు. ఇందుకు సంబంధించి మొత్తం 137 రైసు మిల్లుపై కేసులు నమోదు చేయగా, వీటిలో 89 మిల్లులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానివి, మిగిలినవి తెలంగాణా, జార?ండ్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలవని తెలిపారు. ఇప్పటి వరకూ 75 మిల్లులను విజిట్ చేసి వాటి రిజిష్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు.

# మా సినిమా...

## మీ లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదు?



తొక్కిసలాట ఘటనకు సంబంధించి హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని సంధ్య థియేటర్ యాజమాన్యానికి పోలీసులు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఓ ప్రాణం పోయిందని, లైసెన్స్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. ఈ నోటీసులకు పది రోజుల్లోగా వివరణ ఇవ్వాలని హైదరాబాద్ నగర పోలీసులు ఆదేశించారు. ఈ నెల 4వ తేదీన రాత్రి పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్‌లో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందారు. ఆమె కొడుకు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా, సంధ్య థియేటర్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. రద్దు చేయకూడదు?



## షూటింగ్ ముగింపు దశకు చేరుకున్న
# అజిత్ 'విడా ముయార్చి'

తమిళ సీనియర్ హీరో అజిత్, త్రిష జంటగా రూపుదిద్దుకుంటున్న చిత్రం 'విడా ముయార్చి'. ఈ చిత్రం షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. 2025 జనవరిలో పొంగల్ (సంక్రాంతి) సందర్భంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రానికి మగిళ్ తిరుమేని దర్శకుడు. 'విడా ముయార్చి' చిత్రంలో అర్జున్, సంజయ్ దత్, రెజీనా కీలక పాత్రలు పోషిస్తున్నారు. యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించాడు. గత నెలలో వచ్చిన టీజర్ ఆడియన్స్ ను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాలో అజిత్ ఓ పవర్ ఫుల్ రోల్ పోషించినట్టు ఈ చిత్ర అప్‌డేట్స్ చెబుతున్నాయి.గతంలో అజిత్, త్రిష కాంబోలో వచ్చిన ఎన్నై అరిందాల్ (తెలుగులో 'ఎంతవాడు గానీ') చిత్రం భారీ విజయం సాధించింది. ఈ హిట్ పెయిర్ విడా ముయార్చి కోసం మరోసారి కలిశారు. ఈ సినిమా కూడా సక్సెస్ గ్యారంటీ అని అభిమానులు ఉత్సాహంగా ఉన్నారు.కున్న అజిత్ 'విడా ముయార్చి'

## 'డెకాయిట్' నుంచి కొత్త పోస్టర్స్ రిలీజ్.. మారిన హీరోయిన్!

నేడు టాలీవుడ్ యాక్టర్ అడివి శేష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న తాజా చిత్రం డెకాయిట్ నుంచి మేకర్స్ రెండు కొత్త పోస్టర్స్ విడుదల చేశారు. ఇక ఈ సినిమా టైటిల్ కు ఒక ప్రేమ కథ అనే ట్యాగ్ లైన్ కూడా ఇచ్చారు. అయితే, ఇంతకుముందు ఈ చిత్రంలో హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ను ప్రకటించగా.. ఇప్పుడు ఆమె స్థానంలో మృణాల్ ఠాకూర్ ను తీసుకున్నారు. ఇక తాజాగా రెండు పోస్టర్లు విడుదల అయ్యాయి. అందులో ఒక పోస్టర్‌ను మృణాల్ 'ఎక్స్' (ట్విట్టర్)లో షేర్ చేస్తూ.. "అవును వదిలేసాను.. కానీ మనస్ఫూర్తిగా ప్రేమించాను" అని రాసుకొచ్చారు. దీనికి రిప్లైగా అడివి శేష్ మరో పోస్టర్ షేర్ చేశారు. దీనికి ఆయన.. "అవును ప్రేమించావు.. కానీ మోసం చేసావు.. ఇడిచిపెట్టను.. తేల్చాల్సిందే" అని రాసుకొచ్చారు. ఇప్పుడీ రెండు పోస్టర్స్ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. కాగా, ఈ సినిమాను షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తున్నారు.




## నాగచైతన్య నా కోసం హైదరాబాద్ నుంచి ముంబై వచ్చేవాడు: శోభిత

నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహం ఇటీవల వైభవంగా జరిగింది. తాజాగా ఈ కొత్త జంట ఓ జాతీయ మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చింది. ఈ ఇంటర్వ్యూలో ఇద్దరూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.తాను తొలిసారి 2018లో నాగార్జున ఇంటికి వెళ్లానని శోభిత తెలిపారు. 2022లో నాగచైతన్యతో స్నేహం మొదలయిందని చెప్పారు. తనకు ఫుడ్ అంటే చాలా ఇష్టమని... తాము ఎప్పుడు కలిసినా ఫుడ్ గురించి అభిప్రాయాలను పంచుకునేవాళ్లమని తెలిపారు. తెలుగులో మాట్లాడమని నాగచైతన్య తనను తరచూ అడిగేవారని... తెలుగులో మాట్లాడటం వల్ల తమ బంధం మరింత బలపడిందని చెప్పారు. తాము తొలిసారి ముంబైలోని ఓ కేఫ్ లో కలుసుకున్నామని శోభిత తెలిపారు. అప్పుడు తాను ముంబైలో, నాగచైతన్య హైదరాబాద్ లో ఉండేవాళ్లమని... తన కోసం చైతూ హైదరాబాద్ నుంచి ముంబై వచ్చేవాడని చెప్పారు. నాగచైతన్య మాట్లాడుతూ... తెలుగులో మాట్లాడాలని శోభితను ఎప్పుడూ అడిగేవాడినని తెలిపారు. ఇండస్ట్రీలో వివిధ భాషలకు చెందిన వ్యక్తులను కలుస్తుంటామని... వారిలో తెలుగులో మాట్లాడేవారిని చూస్తే తనకు ముచ్చటగా ఉంటుందని చెప్పారు.



## 'పుష్ప-2'పై ట్వీట్..
## నటి సంయుక్తపై నెటిజన్ల ట్రోలింగ్..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కాంబోలో వచ్చిన 'పుష్ప-2: ది రూల్' బ్లాక్‌బస్టర్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమా వసూళ్ల పరంగా ఊచకోత కోస్తోంది. ఇప్పటికే పలు రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇక మూవీ చూసిన పలువురు ప్రముఖులు సైతం పుష్పను మెచ్చుకున్నారు. ఈ క్రమంలో తాజాగా తమిళ నటి, బిగ్‌బాస్ కంటెస్టెంట్ సంయుక్త షన్‌ముఘనాథన్ పుష్ప-2 సినిమా చూశారు. ఈ సందర్భంగా థియేటర్‌లో ఆమెకు ఎదురైన ఓ ఘటనను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. అయితే, అందులో ఆమె చేసిన చిన్న మిస్టేక్ ట్రోలింగ్‌కు కారణమైంది. ఫోనిక్స్ మాల్‌లో 'పుష్ప-2' చూశాను. అయితే, జాతర సీన్‌లో హీరో చీర కట్టుకుని డ్యాన్స్ చేయడంతో నా పక్కన కూర్చున్న ఓ మహిళ పూనకం వచ్చినట్టు ఊగిపోయింది. మహిళను ఆమె భర్త కంట్రోల్ చేయడానికి ప్రయత్నిస్తున్నా అవ్వడం లేదు. దాంతో భయమేసింది. వెంటనే రూ. 10 టికెట్‌లోకి వెళ్లి కుర్చున్నా" అని సంయుక్త రాసుకొచ్చింది. ఇప్పుడీ ట్వీట్ వైరల్ కాగా, దీనిపై నెటిజన్లు ఘోరంగా ట్రోల్ చేస్తున్నారు. రూ. 10 టికెట్ ఎప్పుడో రద్దు అయిందని, నీవు ఏ కాలంలో ఉన్నావని కామెంట్ చేస్తున్నారు. ఇప్పుడు ఎక్కడా ఆ ధరకు సినిమా టికెట్ విక్రయించడం లేదని ట్రోల్ చేస్తున్నారు.

## 'యే కాళీ కాళీ ఆంఖేన్' (నెట్ ఫ్లిక్స్) వెబ్ సిరీస్ రివ్యూ..

'నెట్ ఫ్లిక్స్' ఫ్లాట్ ఫామ్ ద్వారా భారీ వెబ్ సిరీస్ లు ప్రేక్షకులను పలకరిస్తున్నాయి. అలా వచ్చిన మరో క్రైమ్ థ్రిల్లర్ వెబ్ సిరీస్ గా 'యే కాళీ కాళీ ఆంఖేన్' కనిపిస్తుంది. జనవరి 14వ తేదీ .. 2022న ఈ సిరీస్ నుంచి 8 ఎపిసోడ్స్ ను ఫస్టు సీజన్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకుని వచ్చారు. సీజన్ 2ను 6 ఎపిసోడ్స్ గా ఈ ఏడాది నవంబర్ 22 నుంచి స్ట్రీమింగ్ చేస్తున్నారు. రీసెంటుగా తెలుగులోనూ అందుబాటులోకి వచ్చింది. సీజన్ 2 ఎలా ఉందనేది ఇప్పుడు చూద్దాం. కథ: విక్రాంత్ (తాహిర్ రాజ్ భాసిన్) 'షికా' (శ్వేతా త్రిపాఠి)ని ప్రేమిస్తాడు .. ఆమెని పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితంలోకి 'పూర్వ' (అంచల్ సింగ్) అడుగుపెడుతుంది. శ్రీమంతుల ఇంటికి విక్రాంత్ అల్లుడైనందుకు అతని ఫ్యామిలీ సంతోష పడుతుంది. అయితే అతని మనసంతా షికా పైనే ఉంటుంది. ఆమెకి అఖిల్ తో పెళ్లి కుదిరినప్పటికీ, తనతో తీసుకుని వెళ్లిపోవాలని భావిస్తూ ఉంటాడు. అంతకుముందు 'పూర్వ'ను చంపించడానికి ప్లాన్ చేయడంతో సీజన్ 1 పూర్తవుతుంది. 'పూర్వ'ను కిల్లర్ చంపలేదనీ .. కిడ్నాప్ మాత్రమే చేశాడని తెలిసి విక్రాంత్ షాక్ అవుతాడు. కిల్లర్ 100 కోట్లు డిమాండ్ చేస్తే, 300 కోట్లు అడుగుతున్నట్టుగా మామగారైన 'అవస్తి'తో విక్రాంత్ చెబుతాడు. 'షికా' పెళ్లి జరిగిన ఇంట్లోనే అవస్తి అనుచరుడైన ధర్మేశ్ ను విక్రాంత్ హత్య చేస్తాడు. తాము అనుకున్న పనులు అనుకున్నట్టుగా జరిగితే విదేశాలకు పారిపోవడానికి సిద్ధంగా ఉండమని 'షికా' ఫ్యామిలీకి ముందుగానే చెబుతాడు. 'పూర్వ' కిడ్నాప్ డ్రామా అనేక మలుపులు తిరుగుతూ ఉండటంతో, లండన్ నుంచి 'గురు' (గుర్మీత్ చౌదరి)ని అవస్తి పిలిపిస్తాడు. పూర్వను ఎవరు కిడ్నాప్ చేశారు? దాని వెనుక ఎవరున్నారు? అనే విషయాన్ని ఆరా తీయడంపై గురు దృష్టి పెడతాడు. తన గురించిన రహస్యం బయటపడిపోతుందేమోనని విక్రాంత్ భయపడుతూ ఉంటాడు. చివరికి పూర్వను ఎవరు కిడ్నాప్ చేశారో .. ఆమె ఎక్కడ ఉందో గురు కనుక్కుంటాడు. అప్పుడు విక్రాంత్ ఏం చేస్తాడు? పూర్వను వదిలించుకుని షికాతో పారిపోవాలనే అతని ప్రయత్నం ఫలిస్తుందా? అనేది కథ. విశ్లేషణ: మొదటి సీజన్ కి కొనసాగింపుగా సీజన్ 2 కథ నడుస్తుంది. ఒక్కో ఎపిసోడ్ నిడివి 40 నిమిషాల పైన ఉంటుంది. 10 ప్రధానమైన పాత్రల చుట్టూ ఈ కథ నడుస్తూ ఉంటుంది. ఈ కథకి స్క్రీన్ ప్లే ప్రధానమైన బలం అని చెప్పాలి. అన్ని పాత్రలను కలుపుకుంటూ వెళుతూ, ప్రతి ఎపిసోడ్ చివరిలో ఉత్కంఠను రేకెత్తించే బ్యాంగ్ ఇస్తూ వెళ్లారు. దాంతో తరువాత ఎపిసోడ్ లో ఏం జరుగుతుందా అనే ఒక ఆసక్తి ఆడియన్స్ కి కలుగుతుంది విక్రాంత్ భార్య ఎంతో శ్రీమంతురాలు .. అతణ్ణి ఆమె ఇష్టపడి పెళ్లి చేసుకుంటుంది. అయినా ఆమెను వదిలించుకుని, 'షికా' అనే ఒక మిడిల్ క్లాస్ యువతితో వెళ్లిపోవాలని అతను ప్లాన్ చేస్తూ ఉంటాడు.

## 'సింటా' పేరుతో సినీ నటి మహిమా గౌర్‌కు సైబర్ నేరగాళ్ల టోకరా



సినీ అండ్ టీవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (సింటా) పేరుతో సినీ నటి మహిమా గౌర్ (24)కు సైబర్ కేటుగాళ్లు టోకరా వేశారు. హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లో ఉంటున్న నటికి ఈ నెల 6న రంజన్ షాహీ అనే వ్యక్తి ఫోన్ చేసి తనను తాను నిర్మాతగా పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత అనిత అనే మరో మహిళ ఫోన్ చేసి తాను సింటా నుంచి హెచ్‌ఆర్ డైరెక్టర్‌ను మాట్లాడుతున్నానని పరిచయం చేసుకుంది. సింటాలో జీవితకాల సభ్యత్వాన్ని రూ. 50,500కే అందిస్తున్నట్టు చెప్పింది.ఆమె మాటలు నమ్మిన మహిమా గౌర్ ఆమె చెప్పిన ఖాతాకు మూడు విడతలుగా రూ. 50,500 ట్రాన్స్‌ఫర్ చేశారు. అయితే, ఆ తర్వాత కూడా ఇంకా డబ్బులు చెల్లించాలని కోరడంతో అనుమానం వచ్చిన మహిమ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు రూ. 20,200 సైబర్ నేరగాళ్ల ఖాతాలోకి వెళ్లకుండా అడ్డుకున్నారు. నటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## 'బండిష్ బాండిట్స్ -2' (అమెజాన్ ప్రైమ్) వెబ్ సిరీస్ రివ్యూ

గతంలో వినోదీలో రూపొందిన 'బండిష్ బాండిట్స్' వెబ్ సిరీస్ 10 ఎపిసోడ్స్ తో ప్రేక్షకులను పలకరించింది. సీజన్ 2ను 8 ఎపిసోడ్స్ గా ఈ నెల 13వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కి తీసుకొచ్చారు. తెలుగు .. తమిళ భాషల్లోను ఈ సిరీస్ అందుబాటులో ఉంది. ఆనంద్ తివారి దర్శకత్వం వహించిన ఈ సిరీస్, రొమాన్స్ ను టచ్ చేస్తూ సాగే ఎమోషనల్ డ్రామా. అలాంటి ఈ సిరీస్ కథేమిటనేది ఇప్పుడు చూద్దాం. కథ: జోధ్ పూర్ లో రాధే మోహన్ రాథోడ్ (నసీరుద్దీన్ షా) అనే సంగీత విద్వాంసుడు తన కుటుంబంతో కలిసి జీవిస్తూ ఉంటాడు. ఆయన పెద్ద కొడుకు రాజేంద్ర - కోడలు మోహిని ఇద్దరూ సంగీతంలో మంచి ప్రవేశం ఉన్నవారే. ఇక రాధే మోహన్ రాథోడ్ ను తండ్రిగా చెప్పుకునే దిగ్విజయ్ రాథోడ్ కూడా సంగీతంలో మంచి అనుభవాన్ని సంపాదిస్తాడు. రాజేంద్రకి .. దిగ్విజయ్ రాథోడ్ కి మధ్య వారసత్వ పోరు నడుస్తూ ఉంటుంది.



## బేబీ జాన్ ప్రమోషన్స్‌లో భాగంగా కపిల్ శర్మ షోలో పాల్గొన్న డైరెక్టర్ అట్లీ



ది గ్రేట్ ఇండియన్ కపిల్ షోలో తాజాగా ప్రముఖ దర్శకుడు అట్లీ పాల్గొన్నారు. తాను నిర్మించిన బేబీ జాన్ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరోహీరోయిన్లు వరుణ్ ధావన్, కీర్తి సురేశ్‌లతో కలిసి అట్లీ ఈ కామెడీ షోకు వెళ్లారు. ఈ సినిమా విజయ్‌తో అట్లీ తీసిన 'తెరీ'కి రిమేక్. ఈ సందర్భంగా హోస్ట్ కపిల్ శర్మ ఆయనపై జాత్యహంకార వ్యాఖ్యలు చేశారు. ఒక విధంగా చెప్పాలంటే చాలా అవమానకరంగా మాట్లాడారాయన. అట్లీని ఉద్దేశించి మీరెప్పుడైనా ఒక స్టార్ హీరోను మొదటిసారి కలిసినప్పుడు, అట్లీ ఎక్కడా అని ఎవరైనా మిమ్మల్ని ప్రశ్నించారా? అని పరోక్షంగా ఆయన రంగు గురించి ప్రస్తావించారు. దీంతో కపిల్ శర్మకు దిమ్మతిరిగేలా అట్లీ సమాధానం ఇచ్చారు. మొదట తాను కలిసిన స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురగదాస్ అని చెప్పి, ఆయనకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు అట్లీ. దానికి కారణం తన తొలి సినిమా రాజారాణికి నిర్మాత మురగదాస్ కావడమే. తొలిసారి ఆయనను కలిసి కథ వినిపించినప్పుడు ఆయన తన రూపు, రంగు చూడలేదని అట్లీ అన్నారు. కేవలం తాను కథ చెప్పిన విధానం, దానిపై తనకు ఉన్న నమ్మకాన్ని మాత్రమే ఆయన చూశారని తెలిపారు.